నేటి దినపత్రిక
సూర్య ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
www.suryaa.com
19వ వసంతంలోకి ...
సోమవారం 29-12-2025 పేజీలు : 19



# విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు

- ఒకే ఒక్కడు గా సీపీ శంఖబత్రబాగ్చి
- కేసులను సత్వరం పరిష్కరించడంలో చర్యలు
- నేరాలు నియంత్రించడంలో వ్యూహాత్మక నిర్ణయాలు
- అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం
- ఫలితాలు ఇస్తున్న సాహసోపేతమైన నిర్ణయాలు

2లో



# ఒకే ఒక్కడు

# సింహాగిరి పై వైకుంఠ వైభవం

- ఉత్తర ద్వార దర్శనానికి సర్వం సిద్ధం
- అపురూప ఘట్టానికి దేవస్థానం యంత్రాంగం అహర్నిశలు



3వ పేజీలో

# అధికారుల చొరవ తో తప్పిన ప్రమాదం..!!

(వార్త 3వ పేజీలో )

# రాష్ట్రంలో కార్మిక శక్తికి విశాఖే కేంద్రం



- సమస్య ఏదైనా సానుకూలంగా స్పందిస్తాం
- కార్మిక కష్టాలు తీర్చడంలో సీఐటీయూ ప్రత్యేక కృషి
- రెండో రోజు శ్రామిక ఉత్సవ్‌లో వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు అత్యధికంగా ఉన్న నగరం విశాఖపట్నమేనని విశాఖ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) కమిషనర్ తేజ్ భరత్ స్పష్టం చేశారు.

(తరువాయి 3వ పేజీలో)

# మల్కాపురం ట్రాఫిక్ ఎస్ఐ పై దాడి...!



- ఘటన పై మల్కాపురం సీఐ సీరియస్
- కేసు నమోదు చేసిన పోలీసులు
- నేవల్ లెఫ్టినెంట్ కమాండర్ దురుసు ప్రవర్తన
- మద్యం మత్తులో ట్రాఫిక్ పోలీసులతో గొడవ
- పోలీసులపై చేయి చేసుకున్న నేవల్ కమాండర్



2వ పేజీలో

## విశాఖ రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీలు చేసిన
# డిఆర్ఎం బోహ్రా



6వ పేజీలో



# విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు

⇨ ఎలాంటి కార్యక్రమాన్ని అయిన విజయవంతం చేయడంలో కీలకపాత్ర ⇨ పోలీస్ శాఖకు మరింత గౌరవాన్ని పెంచుతున్న సిపి ⇨ సిబ్బంది సంక్షేమం కోసం అహర్నిశలు ⇨ దేశంలో ఎక్కడ లేని విధంగా ట్రాన్స్ జెండర్స్ కు ఉద్యోగాలు ⇨ ఉత్తమ అధికారిగా ప్రముఖులచే ప్రశంసలు



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా, విశాఖలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు అహర్నిశలు శ్రమిస్తూ విశాఖ పోలీసుల గౌరవాన్ని మరింతగా పెంచుతూ, విశాఖ పోలీసుల గౌరవాన్ని మరింతగా పెంచుతూ అందరి ప్రశంసలు అందుకుంటూ, పోలీసు అధికారులకు స్ఫూర్తిగా నిలుస్తున్న వ్యక్తి విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి. ఆయన విశాఖలో సీపీగా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పోలీసు వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. మొదట ఆరు నెలలు ఆయన పనితీరు చూసి అందరూ గొప్పగా కొనియాడారు. ఆ తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు కఠినంగా ఉండటంతో ఎంతో గొప్పగా ప్రశంసించిన వారే విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. అటు రాజకీయంగా కూడా ఆయనపై ఒత్తిడి పెరిగింది. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, నేరాలకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు, తనదైన శైలిలో ముందుకు వెళ్తూ నేరస్తులకు చుక్కలు చూపించారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆయన తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు కొందరకు మింగుడు పడని పరిస్థితి ఏర్పడింది. పోలీసు శాఖను ప్రక్షాళన చేసే దిశగా చేస్తున్న ప్రయత్నాలకు కూడా కొందరు పోలీసు అధికారులు నుంచి విమర్శలు కూడా రావడం జరిగింది. ఈ క్రమంలోనే ఆయనను విశాఖ నుంచి బదిలీ చేయించాలని చాలామంది ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. రేపో, నేడో సిపి బదిలీ అంటూ విస్తృతంగా ప్రచారం జరిగింది. మీడియాలో కూడా వరుస కథనాలు వచ్చాయి. పోలీసు శాఖలో కొందరు అధికారులు కూడా దీనిపై బాహాటంగా మాట్లాడారు. తాము చేస్తున్న పనులకు సిపి అడ్డుపడుతున్నారని చాలామంది కిందిస్థాయి అధికారులు ఘాటుగానే విమర్శించినట్లు తెలుస్తుంది. అయినప్పటికీ కూడా సిపిని ఎవరు ఏమి చేయలేకపోయారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన సిపి నేరుగా రంగంలోకి దిగి తాను బదిలీ అవ్వడం లేదంటూ, సీపీగా ఇక్కడే కొనసాగుతానంటూ ఆయన తెలియజేయడం జరిగింది. సిపి బదిలీ అంటూ జరుగుతున్న ప్రచారానికి ఇక్కడితో ఫుల్ స్టాప్ పడినట్లు అయింది. రాష్ట్ర ప్రభుత్వానికి సీపీపై అపార నమ్మకం కలిగింది. విశాఖలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన చూపిస్తున్న చొరవ, విశాఖలో ఎలాంటి కార్యక్రమం నిర్వహించిన దానిని విజయవంతం చేయడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించడం ప్రభుత్వ దృష్టిలో పడడం జరిగింది. సిపిగా కొనసాగుతున్న డాక్టర్ శంఖబ్రత బాగ్చికి డిజీ గా రాష్ట్ర ప్రభుత్వం కీలక పదోన్నతి కల్పించింది. అధికారికంగా ప్రభుత్వం జీవో కూడా విడుదల చేయడం జరిగింది. ఒకేసారి అటు సీపీగా ఇటు డీజీగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఆయనకు కలిగింది. ఆయన మీద ప్రభుత్వానికి ఉన్న నమ్మకమే ఇందుకు నిదర్శనం. గంజాయి నియంత్రణలో ఆయన చేపట్టిన చర్యలు ఫలితాలు ఇచ్చాయి. పాత రౌడీలు,రౌడీషీటర్ల అరాచకాలు పెట్టేందుకు తీసుకున్న నిర్ణయాలు కూడా ఫలితాలు ఇవ్వడం జరిగింది.మహిళా భద్రతకు ప్రధాని తీస్తూ ఆయన చేపడుతున్న చర్యలు కూడా పలువురు ప్రశంసలు అందుకున్నాయి. చాలామందికి పోలీస్ స్టేషన్ ద్వారా తమకు న్యాయం జరగలేదని నేరుగా సిపిని కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేసుకోవడంతో సిపి నేరుగా తన వాట్సాప్ నంబర్ ను అందరికీ ఇచ్చి ఎవరికీ ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా తనను ఫోన్ ద్వారా లేదా వాట్సాప్ కి మెసేజ్ చేయాలని సిపి సూచించడం జరిగింది. రాష్ట్రంలో ఇలా ప్రజలకు ఫోన్ నెంబర్ ఇచ్చిన సిపి ఈయన తప్ప ఇక ఎవ్వరు లేరు.నేరుగా తనకొచ్చిన ఫిర్యాదులపై స్పందించి అప్పటికప్పుడే సిపి స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవడంలో ఆయన తీసుకుంటున్న శ్రద్ధ పై పలువురు నుంచి ప్రశంసలు వస్తున్నాయి.దేశంలో ఎక్కడ లేని విధంగా ట్రాన్స్ జెండర్లు కు ఉద్యోగ భవిత ఇవ్వడంతో వారి దృష్టి లో దేముడు గా నిలిచారు. ఇదివరకు విశాఖలో సీపీగా పనిచేస్తున్న వారందరూ ఒక లెక్క,ఇప్పుడు ఈయన మరొక లెక్క అన్నట్లుగా జనాలు చర్చించుకోవడం మొదలుపెట్టారు. గంజాయి కేసులతోపాటు మాదకద్రవ్యాల కేసులు, సైబర్ నేరాలు, దోపిడీలు, కొట్లాట కేసులు, హత్యలు నా ఎన్నో కేసులలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించడంలో ఆయన సఫలమయ్యారు. సిపి ఆదేశాల మేరకు ఇతర పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురాకుండా సిపి తీసుకుంటున్న చర్యలు పట్ల అధికార పార్టీ నేతల నుంచి కూడా అభినందనలు వస్తున్నాయి. చాలా మంది పోలీసు అధికారులు సిపిని స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. తనకు ఎన్ని ప్రశంసలు వచ్చినా ,ఎంత మంది పొగిడినా అవేవీ తాను పట్టించుకోకుండా తన విధులను సక్రమంగా నిర్వహిస్తూ వస్తున్నారు. అటు పోలీసు శాఖకే కాకుండా యువతకు కూడా ఆయన రోల్ మోడల్ గా నిలుస్తున్నారు. ఒక పోలీస్ అధికారి గాని కాకుండా ఇతరులకు మంచి చెప్పడంతో పాటు మంచి చేయడంలో కూడా ఆయన ఎప్పుడు ముందుంటారు. ఎవరి ఒత్తిడికి లొంగకుండా, తన నిర్ణయాలు తాను తీసుకుంటూ వస్తున్నారు. సాటి వరకు సహాయం చేయడంలో మానవతను చూపుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాగే పోలీసులను కూడా సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నారు. ఈయన సిపిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత విశాఖలో ఎన్నో రాజకీయ పార్టీల మహాసభలు, సమావేశాలు జరిగాయి. ప్రభుత్వ కార్యక్రమాలు కూడా జరిగాయి. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ సదస్సులు కూడా కొనసాగాయి. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనలు కూడా విజయవంతం కావడంలో విశాఖ పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ విషయంలో సిపిని ప్రశంసించాల్సిందే. ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ, ఎలాంటి విషయంలో కూడా తొందరపడకుండా, పోలీసు శాఖకు చెడ్డ పేరు లేకుండా, ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉండటంలో ఆయనకు ఆయనే సాటి. ఇదే కాదు ఆయనకు తెలుగు అన్నా, తెలుగు భాష అన్నా చాలా ఇష్టం. ప్రభుత్వ కార్యక్రమమైన ప్రైవేట్ కార్యక్రమం అయినా సాధ్యమైన మేర ఆయన తెలుగులోనే మాట్లాడడానికి ప్రయత్నం చేస్తారు. తను చెప్పే ప్రతి విషయం కూడా అందరికి అర్థం కావాలని భావించే వ్యక్తి ఆయన. ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ, ఆప్యాయంగా పలకరిస్తూ, మంచి వ్యక్తిత్వం గల అధికారిగా గుర్తింపు పొందారు.

# మల్కాపురం ట్రాఫిక్ ఎస్ఐ పై దాడి..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

మద్యం మత్తులో నేవల్ లెఫ్టినెంట్ కమాండర్ రభస చేసాడు. మద్యం అతిగా సేవించి కారు వేగంగా నడుపుతూ బీభత్సం సృష్టించాడు. అడ్డుకున్న పోలీసులతో వాగ్విధానికి దిగాడు. అంతటితో ఆగకుండా పోలీసులపై చేయి చేసుకున్నాడు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై చేయి చేసుకున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు. ఈ ఘటన సింధియా జంక్షన్ వెళ్తున్న రహదారిలో చోటుచేసుకుంది. ఆదివారం తెల్లవారుజామున 4 నుండి 4:30 గంటల సమయంలో రాహుల్ కృష్ణ అనే నేవల్ లెఫ్టినెంట్ కమాండర్ తన కారును వి డి ఆర్ జంక్షన్ నుండి సింధియా జంక్షన్ వైపునకు అతి నిర్లక్ష్యంగా, అడ్డదిడ్డంగా, వేగంగా కారులో వెళ్తూ బీభత్సం సృష్టించాడు. అదే సమయంలో ఐ ఓ సి సిబ్బంది పైప్ లైన్ జంక్షన్ దగ్గర వంతెనను తగిన జాగ్రత్తలతో నిర్మిస్తూ ఉన్నారు. డి డి ఆర్ జంక్షన్ అలాగే పైప్ లైన్ జంక్షన్ సమీపంలో ట్రాఫిక్ పోలీసులు అతని వాహనాన్ని ఆపినప్పుడు అతను తన కారును ఆపకుండా తన వాహనాన్ని ప్రమాదకరమైన రీతిలో నడుపుతూ భయభ్రాంతులకు గురి చేశాడు. అండర్ బ్రిడ్జి నిర్మాణ స్థలంలోకి వచ్చి ట్రాఫిక్ ఎస్సై అదే విధంగా సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. అక్కడితో ఆగకుండా పోలీసు సిబ్బందిపై చేయి చేసుకున్నాడు. అతనిని కట్టడి చేయడానికి పోలీసులు ఎంత ప్రయత్నించినప్పటికీ కూడా నేవల్ కమాండర్ మద్యం మత్తులో తను ఏమి మాట్లాడుతున్నాడో తెలియకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ పోలీసులను ఇబ్బంది పెట్టాడు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఆవేశంతో మాట్లాడుతూ వారిని కొట్టడానికి ప్రయత్నించాడు. పోలీసులు ఎంత అడ్డుకున్న సరే అతను వెనక్కి తగ్గకుండా మద్యం మత్తులో వీరవిహారం చేశాడు. ఒక విధంగా చెప్పాలంటే పోలీసులపై దాడి చేశాడు. ఆ సమయంలో అతని చేతిలో ఏదైనా ఆయుధం ఉంటే దానితో పాటు దాడి చేసే అవకాశం లేకపోలేదని అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో పోలీసులపై దాడులు జరగడం సర్వసాధారణంగా మారిపోయింది. ఈ ఐదేళ్ల కాలంలో విశాఖ నగరంలో తరచుగా ఈ ఘటనలు జరుగుతున్నాయి. నిలదీసి ప్రశ్నించిన పోలీసులపై దాడులు చేయడం లేదా బెదిరించడం తమ నేతలతో చెప్పి ఉద్యోగాలు తీయిస్తామని భయపెట్టడం జరుగుతుంది. అయితే పోలీసులు మాత్రం వెనక్కి తగ్గకుండా అటువంటి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా ట్రాఫిక్ పోలీసులపై నేవల్ అధికారి దాడి చేసిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేయడం చర్చకు దారితీసింది. ఇటువంటి ఘటనలో తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు సరైన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దీనిపై సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సీరియస్ గా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# సింహగిరిపై వైకుంఠ వైభవం..

**➪ గిరి శిఖరం అంతటా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అలంకరణలు ➪ భక్తుల దర్శనలు కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్లు ఏర్పాటు**







**సింహాచలం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** ముక్కోటి దేవతలు కొలువుదీరే పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని,శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి వారి దివ్య క్షేత్రం సింహాచలం వైకుంఠాన్ని తలపించేలా సన్నద్ధమవుతోంది.ఈ నెల 30 మంగళవారం జరగనున్న వైకుంఠ ఏకాదశి సందర్భంగా,స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్న అపురూప ఘట్టానికి దేవస్థానం యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తోంది.ఏడాదికి ఒక్కసారి మాత్రమే వచ్చే ఈ ఉత్తర ద్వార దర్శనం సకల పాపహరమని, మోక్షదాయకమని భక్తుల గాఢ విశ్వాసం.ఆ పరంజ్యోతిని,సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో,వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈఓ ఆదేశాల మేరకు, ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గిరి శిఖరం అంతటా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అలంకరణలు చేపట్టారు. ఆలయ ప్రాంగణం నయనానందకరంగా విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతోంది. సుగంధభరిత పుష్పాల అలంకరణలతో స్వామివారి సన్నిధి నిజమైన వైకుంఠాన్ని తలపించేలా తీర్చిదిద్దుతున్నారు. భక్తులు గంటల తరబడి వేచి ఉండకుండా ల్ దర్శనం కోసం పటిష్టమైన క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు.భక్తుల భద్రత, సౌకర్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి ఏర్పాటును అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ,బండారు రాంబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు ల నేత ృత్వంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేస్తున్నారు.భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని ఎక్కడా చిన్నపాటి లోపం కూడా తలెత్తకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వారం గుండా స్వామివారి దర్శనం పొందడం మహాభాగ్యమని భావించే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచడమే లక్ష్యంగా దేవస్థానం యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధమైంది. ఈ పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినాన భక్తులందరూ సింహాద్రి అప్పన్నను ఉత్తర ద్వారం గుండా దర్శించుకుని స్వామివారి క ృపాకటాక్షాలకు పాత్రులు కావాలని దేవస్థానం అధికారులు కోరుతున్నారు.ఇప్పటికే వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల తకాడి కొండపై ఎక్కువ ఉండడంతో నగర పోలీసు కమిషనర్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు పై ద ృష్టి సారించారు.డిసిపి మణికంఠ,డీసీపీ ప్రశాంతి మేరీ ఆధ్వర్యంలో క్షుణంగా పరిశీలిస్తున్నారు.

# అధికారుల చొరవ తో తప్పిన ప్రమాదం..!!

**➤ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం**

**➤ ఒక్కసారిగా హడల్ పోయిన ప్రజలు వాహనదారులు..!**

**ఆనందపురం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా ఆనందపురం మండలం పెద్ది పాలెం జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగ తెగిపడి రహదారిపై పడింది. రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ఈ ఘటన జరగడంతో ప్రజలు, వాహనదారులు ఒక్కసారిగా భయాందోళన గురైరు.తెగిపడిన విద్యుత్ తీగను గమనించిన స్థానికులు ప్రాణాపాయం ఉందని గుర్తించి వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా వాహనాల రాకపోకలను నిలిపివేసి, రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులను హెచ్చరించారు. అదే సమయంలో ఆనందపురం విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ఆ ప్రాంతానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో పెద్ద ఎత్తున ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం తప్పింది. కొద్దిసేపటికే ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజినీర్ ఎం. అప్పలనాయుడు ఘటనాస్థలికి చేరుకుని, సిబ్బందితో కలిసి మరమ్మతు పనులను పర్యవేక్షించారు.విద్యుత్ సిబ్బంది జాగ్రత్తగా తెగిపడిన తీగను తొలగించి, లైన్‌ను పునరుద్ధరించే పనులు చేపట్టడంతో జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయినప్పటికీ, అధికారుల సమన్వయ చర్యలతో పరిస్థితి సాధారణ స్థితికి తీసుకొచ్చారు.స్థానికుల సకాలంలో స్పందన, విద్యుత్ శాఖ అధికారుల వేగవంతమైన చర్యల వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని పలువురు ప్రశంసించారు. రద్దీ ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్రంలో కార్మిక శక్తికి విశాఖే కేంద్రం

**మొదటిపేజీ తరువాయి**

కార్మిక శక్తికి విశాఖ కేంద్రబిందువుగా నిలుస్తోందన్నారు.'కార్మిక–కర్షక ఐక్యత వర్ధిల్లాలి' అనే నినాదంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ సమీపంలో ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆదివారం రెండో రోజు నిర్వహించిన శ్రామిక ఉత్సవ్ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారంలో సీఐటీయూ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.1970లో ప్రారంభమైన సీఐటీయూ ఇప్పటివరకు కార్మిక హక్కుల పరిరక్షణలో ఎన్నో విజయాలు సాధించిందన్నారు. విశాఖలో కార్మికుల సంఖ్య అధికంగా ఉండటంతో పాటు, పరిశ్రమలు, పోర్ట్, ఐటీ రంగాలు విస్తరిస్తుండటంతో కార్మిక ప్రాధాన్యం మరింత పెరిగిందన్నారు. కార్మికులకు సంబంధించిన సమస్యలు గానీ, అభివ ృద్ధికి సంబంధించిన అంశాలు గానీ ఎదురైతే ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భరోసా ఇచ్చారు.విశాఖలో రూ.వందల కోట్ల అభివ ృద్ధి ప్రాజెక్టులు నగరంలో రానున్న రోజుల్లో రూ.వందల కోట్ల పెట్టుబడులతో అనేక అభివ ృద్ధి ప్రాజెక్టులకు ప్రభుత్వం శ్రీకారం



చుడుతుందని తేజ్ భరత్ తెలిపారు. తర్లువాడలో గూగుల్ ప్రాజెక్ట్, కాపులుప్పాడలో ఐటీ హబ్, మధురవాడలో ఐటీ కంపెనీల స్థాపనతో పాటు విశాఖను అడ్వెంచర్ హబ్‌గా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల కోసం వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో గ ృహ నిర్మాణ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నగరంలో ఉన్న 50 మురికివాడల రీ–డెవలప్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కార్మికుల సామాజిక భద్రత, శిక్షణ, నైపుణ్యాభివ ృద్ధికి లేబర్ రిఫార్మ్స్ కీలకంగా ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐగా ధర్మేంద్ర బాధ్యతలు స్వీకరణ



**ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐగా ధర్మేంద్ర బాధ్యతలు స్వీకరించారు. ద్వారకా లా అండ్ ఆర్డర్ ఎస్సైగా పనిచేసిన ఆయన బదిలీపై ట్రాఫిక్ ఎస్ఐ గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పమన్నారు. హనుమంతు వాక, ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు కృషి చేస్తామన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా వాహనాలు నడిపేవారు ద్విచక్ర వాహనాలైతే హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరి అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే చాలా నాతో పాటు జైలు శిక్ష కూడా పడుతుందని హెచ్చరించారు.

## గాదె బాలాజీ ను కలిసిన సత్యనారాయణ



**ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** రాధా రంగ రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదే బాలాజీ ను జీవీఎంసీ, 12వ వార్డు, చినగదిలి, మణికంఠ హెూటల్ అధినేత, కాపు సంఘ నాయకులు బొత్స సత్యనారాయణ మర్యాద పూర్వ కంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి, రంగా ఆశయ సాధనకు కృషి చేస్తానని అన్నారు. రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె బాలాజీ మాట్లాడుతూ ధైర్యానికి, తెగింపుకి, ధీరత్వానికి ప్రతిరూపమైన టువంటి స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఏ ఆశయం కోసమైతే తన తుది శ్వాస విడిచారో, ఆ ఆశయాన్ని సాధించుట కొరకై చేయి చేయి కలిపి బలమైన సంకల్పంతో కుల,మత, జాతి భేదాలు లేకుండా కృషి చేయాలని పేర్కొన్నారు.

## నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్

**– జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



**ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు.నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఒకే తరగతి గదిలో చదువుకుంటూ ఇప్పటికీ మరవకుండా ఎన్నాళ్లయిన మేమంతా ఒక్కటే అంటూ.... ఆరిలోవ, విశాఖ తదితర జిల్లాల్లో ఎక్కడెక్కడో చదువుకున్న విద్యార్థులు ఒక్కటై ఆత్మీయ కలయిక తో కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అనుభవాలను పంచుకున్నారు. పదవ తరగతి 85,86 సంవత్సరం బ్యాచ్ కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు అచ్యుతాపురం మండలం, చో డేపల్లి గ్రామం లో కలుసుకొని ఆత్మీయ వనభోజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఆటపాటల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ ఆత్మీయ కలయికలో మల్ల నాగేశ్వరరావు, డాక్టర్ ఆర్ఎస్ నాయుడు, కడియాల వెంకట అప్పారావు, పెంటకోట ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విజయనగరం

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు : సిఐ బి.రామకృష్ణ



**నెల్లిమర్ల, డిసెంబరు 28, మేజర్ న్యూస్ :** రామతీర్థం రామస్వామి దేవస్థానాన్ని భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ ఆదివారం సందర్శించారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లు గురించి చర్చించారు. సామాన్య భక్తులకు దర్శనం త్వరగా అయ్యేటట్లుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కమ్యూనికేషన్, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంటుందని తెలియజేశారు. 60 మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ రామారావు, ఎస్ఐ బి గణేష్ పాల్గొన్నారు.


## ఆ గట్టుకొస్తావా.. ఈ గట్టుకొస్తావా..



### అంతర్మథనంలో నాయకులు, కార్యకర్తలు

### పంచాయతీ ఎన్నికలు దగ్గర పడటంతో వింత పరిస్థితి

### నెల్లిమర్ల నియోజకవర్గం తాజా రాజకీయాలలో లొల్లి



**భోగాపురం, డిసెంబర్ 29, మేజర్ న్యూస్ :** స్థానిక సమరానికి అంతా సిద్ధమవుతున్న వేళ.. త్రికోణ పోటీల్లో ఎవరు నిలుస్తారనే ఆత్రుత.. సర్పంచ్ రేసులో ఏ పార్టీకి మొగ్గు చూపుతారనే వాదన.. గెలుపు గుర్రం వరించేది పార్టీ జెండాకా సమర్ధవంతమైన నాయకత్వానికా అనేదే రచ్చబండ హాట్ కబుర్లు..

నెల్లిమర్ల నియోజకవర్గంలో త్రికోణ పోటీ అనేది మాత్రం కచ్చితంగా ఉంటుందనే చెబుతున్నారు. కూటమి ప్రభుత్వానికి వైకాపాకే కదా ఈ పోటీ అని అనుకుంటే తప్పులో కాలేసినట్లే.. కూటమిలో కుమ్ములాట ధోరణి ఇంకా ఆగకపోవడంతో ఇటు తెదేపా జనసేన పార్టీల అభ్యర్థి నువ్వా నేనా అంటూ రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే మూడు పార్టీలకు చెందిన నియోజకవర్గస్థాయి నాయకులు గ్రామస్థాయి కమిటీలను నిర్వహించడం, బలమైన నాయకుడిని ఈసారి పోటీలో దించేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర నాయకత్వం కూటమి ఉన్నప్పటికీ నెల్లిమర్ల నియోజకవర్గంలో మాత్రం తెదేపా, జనసేన నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో వైకాపా వైపే పవనాలు వేస్తాయంటూ వారంతా ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మరో కొద్ది రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతున్న నేపథ్యంలో కూటమి కుమ్ములాట సరిదిద్దకపోతే ప్రత్యర్థి బలపడతాడన్న నిపుణుల ఆలోచనలను ఏమాత్రం కొట్టి పారేయాల్సిన అవసరం లేదు.. ఇక సర్పంచ్ బరిలో దిగే నాయకుడు ఆ పార్టీకి వెళ్దామా.. ఈ పార్టీకి వెళ్దామా అంటూ అంతర్మథనంలో కొట్టుమిట్టాడుతున్నాడు. కూటమి నాయకుల కుమ్ములాటలో వీరిరువురిలో స్ట్రాంగ్ పార్టీకి వెళ్లేందుకు పావులు కదుపుతుండగా.. మరికొందరు వైకాపాకి ఈసారి గెలుపు దక్కుతుందంటూ ప్రచారం జోరుగా చేస్తున్నారు. పార్టీ జెండాలు మోసే వ్యక్తి కూడా ఈసారి స్థానిక సమరంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడి తన సత్తా చూపించి అధికార పార్టీ వైపు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇక స్థానిక సమరంలో అభ్యర్థుల ఖరారు తరువాత నెల్లిమర్ల నియోజకవర్గ రాజకీయాల్లో ఎలాంటి పరిస్థితి ఉండబోతుందనేది వేచి చూద్దాం...

## వరిగడ్డి వాము దగ్ధం



**బాడంగి, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల కేంద్రంలోని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు సమీపంలో ఉన్న రైతుల కల్లాల వద్ద ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో రైతు తెర్లి అప్పలస్వామికి చెందిన వరిగడ్డి వాము అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.25 వేల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక అధికారి రామసూర్యరావు వెల్లడించారు. ఇదే స్థలంలో అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరావాల్సి ఉందన్నారు. ఇదే స్థలంలో అగ్నిప్రమాదం జరగడం రెండవసారి అని గ్రామ సర్పంచ్ కండి రమేష్ తెలిపారు.

## గొర్రెపోతుల పందేలపై పోలీసుల దాడి

### ఏడుగురు అరెస్టు-నగదు, గొర్రెపోతులు స్వాధీనం



**బాడంగి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** మండలంలోని పాల్తేరు గ్రామ శివారులో అక్రమంగా గొర్రెపోతుల పందేలు నిర్వహిస్తున్నారని అందిన సమాచారంతో స్థానిక ఎస్ఐ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆదివారం రైడ్ నిర్వహించారు. ఈ దాడిలో పందేలు నిర్వహిస్తున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేయగా, వారి వద్ద నుంచి రెండు గొర్రెపోతులు మరియు రూ.23,160 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తారకేశ్వరరావు మాట్లాడుతూ, సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవనిహెచ్చరించారు.

కోడి పందేలు, గొర్రె పందేలు, పేకాట, మత్తు పానీయాల సేవనం మరియు అక్రమ విక్రయాలు నేరాలేనని, ఇలాంటి కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



**విజయనగరం, డిసెంబర్ 28: మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని ఏపీయూ డబ్ల్యూజే డిప్యూటీ జనరల్ సెక్రటరీ పిఎస్ఎస్వి ప్రసాద్ అన్నారు. విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులకు చేదోడు వాదోడుగా ఉంటామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఐజేయు ప్లీనరీ ఆవిష్కరించారు. విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగాల నరసింగరావు వృత్తిపరంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని గురించి పట్టించుకోవడం లేదని చెప్పారు. జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అనారోగ్యానికి గురైన జర్నలిస్టులకు సంక్షేమ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేదుల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ సురేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంఎస్ ఎన్ రాజు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు టి రాధాకృష్ణ, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు సన్యాసిరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వివిం పాత్రో, ఉపాధ్యక్షుడు పంచాది అప్పారావు,చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు కెజె శర్మ, ప్రధాన కార్యదర్శి సముద్రాల నాగరాజు తోపాటు అనేకమంది పాత్రికేయులు పాల్గొన్నారు.

## కొవ్వాడకు ఇక మహర్దశ

### మాధవమ్మ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్లతో మారిపోనున్న కొవ్వాడ పంచాయితీ



**పూసపాటిరేగ, డిసెంబరు 28, మేజర్ న్యూస్ :** ఒకప్పుడు వర్షం పడితే చాలు ఆ పంచాయతీ బయట అడుగు పెట్టాలంటేనే బురద భయం గా మారి సొంత పనులను సైతం వాయిదాలు వేసుకోవలసిన పరిస్థితి ఏర్పడేది. దీనితో పంచాయితీ రూపురేఖలే మార్చాలని రాష్ట్రంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్ది సకల సౌకర్యాలు కల్పించాలని ఆ సర్పంచ్ కలలుగన్నారు. ఆ సర్పంచ్ కు ఎమ్మెల్యే మాధవ నిధులు కూడా పూర్తిస్థాయిలో సహకారం అందించడంతో ఇప్పుడు ఆ పంచాయతీ పురవీధుల్లోనే కాకుండా శివారు వీధులతో పాటు కల్లాల సైతం రహదారులను నిర్మించి ఆ సర్పంచ్ శభాష్ అనిపించుకున్నారు. మండలంలోని ఆ పంచాయతీ కొవ్వాడ అగ్రహారం పంచాయతీగా గుర్తుండిపోతుంది. పంచాయతీకి చెందిన కోట్ల రఘు పంచాయతీని ఇప్పటికే ఇంటింటి కులాయిలతో పాటు తాగునీటి శుద్ధ జలాలు, మినీ స్టేడియం ప్రాంగణం, మరణించిన వారి కోసం ప్రత్యేక స్వర్గధామాలు తన సొంత నిధులతో నిర్మించిన సర్పంచ్ కోట్ల రఘు తాజాగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అభివృద్ధి నిధులతో రూ.2.20 కోట్లతో సీసీ రోడ్డుతో పాటు, డ్రైన్లకు కూడా శ్రీకారం చుట్టారు. పంచాయితీలో ఉన్న వీధులను కూడా విశాలంగా పరిశుభ్రంగా ఉండేందుకు అదే స్థాయిలో సిసి రోడ్లు, డ్రైన్లను నిర్మించడంతో పూర్తిగా కొవ్వాడ పంచాయతీ గ్రూపు రేఖలే మారిపోయాయి. పంచాయతీలో ప్రధాన వీధులతో పాటు శివ ప్రాంతాలు, చివరకు కల్లాల సైతం రహదారులను నిర్మించి సుందరంగా సుందరంగా, చూడముచ్చటగా రహదారులు, డ్రైన్లు కొవ్వాడను మైమరిపించే విధంగా నూతనత్వాన్ని తలపిస్తున్నాయి. ఈ విషయమై సూర్య ప్రతినిధితో సర్పంచ్ కోట్ల రఘు మాట్లాడుతూ పంచాయతీని అభివృద్ధి చేయాలన్న సంకల్పం ఉన్నప్పటికీ ఎమ్మెల్యే మాధవ అమ్మ తన పంచాయతీకి పూర్తిస్థాయిలో నిధులు అందించడం వల్లే పూర్తిస్థాయిలో రహదారులు వేయగలిగానని ఈ సందర్భంగా రఘు స్పష్టం చేశారు.

## విశేషంగా ధనుర్మాస వేడుకలు



**విజయనగరం టౌన్, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** శ్రీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ మురళీకృష్ణ స్వామివారి సన్నిధిలో ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజూ విశేష పూజాది కార్యక్రమంలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం తిరుప్పావడ సేవ అంటే పులిహోర, పళ్ళు,పువ్వులు, స్వీట్స్ తో శ్రీ వెంకటేశ్వరస్వామి రూపం భక్తులచే అలంకరించబడింది. ఈ చిత్రం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో దేవస్థానం పాలకమండలి సభ్యులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, పెంటపాటి విజయరామయ్య, పచ్చిగుళ్ల రామారావు, పెంటపాటి లక్ష్మణస్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణి చేసారు.

# పొందూరు ఖాదీని విశ్వవ్యాప్తం చేద్దాం

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు – జిఐ ట్యాగ్ మంజూరుకు కృషి చెందినందుకు రామ్మోహన్ నాయుడును సన్మానించిన ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం సభ్యులు, పొందూరు ఖాదీ నేతన్నలు – మాకో భరోసా ఇచ్చారంటూ కితాబు – అందరం కలసి పొందూరు ఖాదీని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చిన రామ్మోహన్ నాయుడు**



శ్రీకాకుళం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన పొందూరు ఖాదీని మళ్ళీ ప్రాచుర్యంలోకి తీసుకురావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు శ్రీకాకుళం లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం సభ్యులు, స్థానిక టీడీపీ నేతలు, పొందూరు ఖాదీ కార్మికులు మర్యాదపూర్వకంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో భేటీ అయ్యారు. తమ ఖాదీలో నకిలీల బెడద అరికట్టే విధంగా, పొందూరు ఖాదీకి విలువ పెంచే విధంగా జి. ఐ ట్యాగ్ మంజూరుకు కృషి చెందినందుకు ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాల తమ కష్టాన్ని తొలగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ.. ఇదే తోడ్పాటు భవిష్యత్ లో కూడా అందివ్వాలని కోరారు. దీనిపై రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నేతన్నల తోడ్పాటుతో మళ్ళీ పొందూరు ఖాదీని విశ్వవ్యాప్తం చేద్దామని, జి. ఐ ట్యాగ్ తో పూర్వ వైభవం సాధించడం సులభం అని అన్నారు. పొందూరు ఖద్దరు అంటే గౌరవం అని.. ఆ గౌరవాన్ని కాపాడుతున్న నేతన్నలకు కూటమి సర్కారు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొందూరు పట్టణ అధ్యక్షుడు శ్రీరంగ నాయకులు టిడిపి నేత దండా రవికుమార్, ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం అధ్యక్షులు గొంటుకు కామేశ్వర ప్రసాద్, కార్యదర్శి దండా వెంకటరమణ, ఉపాధ్యక్షులు కొండల రావు, కార్యవర్గ సభ్యులు, ఖాదీ కార్మికులు పాల్గొన్నారు.

# నరసన్నపేట ఆసుపత్రిలో ఏం జరుగుతుంది..!

**- సదరం అవినీతి పై వేటు తప్పదా..? - రోగులకు అందుతున్న సేవలపై ఆందోళన**



**నరసన్నపేట, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రాంతీయ ఆసుపత్రిలో గత కొద్ది కాలంగా సదరం సర్టిఫికెట్స్ మంజూరు విషయంలో జరుగుతున్న లోపాలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సర్టిఫికెట్ల విషయంలో నరసన్నపేట పోలీస్ స్టేషన్లో కేసు కూడా నడుస్తుంది.అయినప్పటికీ ఇంకా చాటుగా జరుగుతున్న సదరం అక్రమ సర్టిఫికెట్స్ వ్యవహారం కొనసాగుతున్న పట్ల వైద్యులు అధికారులు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో జరుగుతున్న లోపాలను డీఈఓ రవికుమార్ సర్టిఫికెట్లు మంజూరులో జరిగిన పలు లోపాలను పసిగట్టారు.చాకచక్యంగా డి ఇ ఓ రవి కుమార్ కనిపెట్టి సదరం డాక్టర్ బి రమణారావు ద్రుష్టి లో పెట్టగా వెంటనే స్పందించి తమ ఉనికికే ప్రమాదం అని భావించి లోతుగా పరిశిలించి పూర్తి వివరాలు సేకరించి, డాక్టర్ రమణారావు ఆసుపత్రి ఉన్నత అధికారులకు పిర్యాదు రూపంలో తెలియజేశారు . జిల్లా శాక అధిపతులు ఎంక్వయిరీ ఆఫీసర్ గా డాక్టర్ సూర్యారావు ను నియమించారు. ఈనెల 24వ తేదీన ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్ల మంజూరు, అనంతరము జరిగిన లోటపాట్లపై ఎంక్వయిరీ జరిగింది. ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు నుండి వివరాలు సేకరించి వెళ్లారు ఈ కేసు లో డాక్టర్ పరిశీలనలో లేకుండా రీ అప్పీలు సదరం సర్టిఫికెట్స్ జనరేట్ అయినందున, డాక్టర్ రమణారావు, డిఇఓ రవికుమార్ కలసి కొన్ని అదరాలు ను ఎంక్వయిరీ ఆఫీసర్ ముందు తీసుకొచ్చారు. ఎంక్వైరీ ఆఫీసర్ నివేదిక ఆధారంగా దోషులు పై వేటు పడవచ్చు అని భావిస్తున్నారు. ఇక పై ఇటువంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్త పడాలని డాక్టర్ రమణారావుకు డిసిహెచ్ఎస్ మందలించారు.6 అప్పిలు సదరం కు డిఆర్డిఏ నుండి ఒక డిజిటల్ అసిస్టెంట్ ను కలెక్టర్ వారి ఆదేశం ప్రకారం వేశారు. రీ అప్పీలు సదరం విషయమై ఆసుపత్రిలో జరిగిన వ్యవహారంపై ఎంతమందికి సంబంధం ఉందో తెలియవలసింది. కాగా నరసన్నపేట ప్రాంతీయ ఆసుపత్రిలో ఇటీవల పేదల వైద్యం పక్కదారి పట్టిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యులందరూ ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణలో చాలా బిజీగా గడుపుతున్నారు. ఇక్కడికి వచ్చిన రోగులను కూడా ప్రైవేట్ ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు స్థానికులు అంటున్నారు. గతంలో ఆసుపత్రిలో జరిగిన పల సంఘటనలు దీనికి నిదర్శనం గా నిలుస్తున్నాయి. ఆస్పత్రిలో ఓపి సమయంలో పలువురు వైద్యులు అందుబాటులో ఉండడం లేదని, ఆసుపత్రి పర్యవేక్షణలో, నిర్వహణలో చాలా లోపాలు ఉన్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారుల పరిశీలన చేసి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అందరి సహకారం తో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**- కొత్తగా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైన అరుణ్ కుమార్**

**కొత్తూరు, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలో కార్యకర్తలు, నేతలు అభిమానులు అందరి సహకారం తో పార్టీ అభివృద్ధి చేస్తానని ఇటీవల జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆగతముడి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విధంగా అన్నారు. పార్టీ అధిష్టానవర్గం కార్యదర్శి గా నియమించిన తర్వాత మండల కమిటీ ఆధ్వర్యంలో అరుణ్ కుమార్ ను సన్మానించారు. కొత్తూరు రాజకీయాల్లో తన తన తండ్రిని ఆదరించే టట్లు తనకు మద్దత్తు నిచ్చి ఆదరించాలని అరుణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సమావేశనికి హాజరైన సీనియర్ నేత కురువృద్ధుడు ఆగతముడి బైరాగి మాట్లాడుతూ కొత్తూరు మండలంలో నిస్వార్ధం గా నిజాయితీగా ప్రజలకు సేవలు అం దించానని తనకు ఆదరించినట్లే కార్యదర్శి గా నియమితులైన తన కుమారుడు అరుణ్ కుమార్ ను ఆదరించాలని నాయుడు విజ్ఞప్తి చేశారు. దేశం నాయకులు గోగుల వర ప్రసాద నాయుడు, పడాల లక్ష్మణరావు మండల పార్టీ,అధ్యక్షులు మాధవరావు, వీరబాద్రస్వామి, కొమరాపు వెంకటరావు , ఎద్దు సంతోష్, తదితరులు మాసట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు.



సీనియర్ నేత మాజీ సర్పంచ్ కొమరాపు వెంకటరావు మాట్లాడుతూ పార్టీ లో వర్గ పోరు ఉందని స్థానిక ఎన్నికల ముందు ఒకే త్రాటిపైకి తీసుకొని రావాలని లేనట్లైతే పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని , అందువల్ల మండల నేతలు సమస్య పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని తన ప్రసంగంలో వక్కనించారు. ఈ విషయం లో నాయకులందరు సమిష్టి కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో ఆగతముడి మాధవరావు , సీనియర్ నేత బైరాగి నాయుడు , ఎద్దు కన్నం నాయుడు, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ, టొంపల తిరుపతి రావు , సర్పంచ్ యల్ భగవాన్ దాస్ నాయుడు, ఎద్దు దాసు నాయుడు, ముగితి కృష్ణ,పలువురు సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.




# నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



**శ్రీకాకుళం, డిసెంబర్ 28 మేజర్ న్యూస్:** నేడు(సోమవారం) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్ లో (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నరసన్నపేట చేరుకున్న దివ్యాంగుడి తిరుమల యాత్ర..

**- ఆర్థిక సహాయం అందించిన దేశం నాయకులు..**



**నరసన్నపేట, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఇచ్చాపురం నుండి తిరుమలకు వెళ్తున్న దివ్యాంగుడు తిరుమల యాత్ర ఆదివారం నరసన్నపేటకు చేరుకుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తిరుమల వెంకన్నను దర్శించేందుకు మూడు చక్రాల సైకిల్ తో వెళ్లేందుకు మొక్కుకున్న కంచిలి మండలానికి చెందిన నెయ్యిల ప్రసాద్ ఈనెల 20వ తేదీన ఇచ్చాపురం నుండి తిరుమలకు బయలుదేరారు. రోజుకు సుమారు 15 కిలోమీటర్లు సైకిల్ యాత్ర నిర్వహిస్తూకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో నర్సంపేట చేరుకున్న ఆయనను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా ఆహ్వానించారు. తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిని నెయ్యిల ప్రసాద్ కలుసుకున్నారు. తనకు అన్ని వర్గాల ప్రజల నుండి సహకారం అందుతుందని, దిగ్విజయంగా యాత్రను పూర్తి చేసుకుని మోకాలు సహాయంతో కొండకు చేరుకుంటానని ప్రసాద్ తెలియజేశారు. స్థానిక జట్టు కలసి యూనియన్ కార్యాలయ భవనం వద్ద నరసన్నపేట నాయకులు స్వాగతం పలుకుతూ, సన్మానం చేసి యాత్ర ద్విగ్జియంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్ , క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, రావాడ కృష్ణారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరామారావు , ఉపాధ్యక్షులు ఊన్న అనిల్ కుమార్,మాజీ ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ ,నేతంటి విశ్వేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి , ఎస్సీ సెల్ కార్యదర్శి కూన రమేష్ , మండల తెలుగు యువత అధ్యక్షులు పల్లి సీతాపతి, తెలుగు యువత సభ్యులు మొయ్య హరి కిషన్ , గోందు గోపి , కింజరాపు సూర్యనారాయణ,మండల సెక్రటరీ కొల్ల ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీలు చేసిన డిఆర్ఎం బొహ్రా

విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అకస్మాత్తుగా పరిశీలన చేసారు. పరిశీలనలో ఏ డి ఆర్ ఏం (ఆపరేషన్స్) కె. రామరావు. ఉన్నతాధికారులు వున్నారు. పరిశీలనలో భాగంగ స్టేషన్‌లో స్వఛతే, ప్రయాణికుల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తనిఖీ చేసారు.బుకింగ్ కార్యాలయం, ఫూట్ ఓవర్ బ్రిడ్జి, కేటరింగ్ స్టాల్స్‌ను పరిశీలించారు.సీసీటీవీ మానిటరింగ్, ప్లాట్‌ఫారమ్‌లలో భద్రతా ఏర్పాట్లను చూసారు. నిరయాలుజి విశాఖపట్నం-కిరండుల్ రూట్‌లో ప్రయాణికుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని, ఈ నెల 29 నుండి





వచ్చే ఏడాది జనవరి 20 వరకు ట్రెయిన్ నంబర్ 58501 విశాఖపట్నం-కిరండుల్ ప్యాసింజర్‌కు ఒక జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌ను జోడించాలని నిరయించారు. ఈ నెల 30 నుండి జనవరి 21 వరకు ట్రెయిన్ నంబర్ 58502 కిరండుల్-విశాఖపట్నం ప్యాసింజర్‌కు కూడా ఒక జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌ను జోడించాలని నిరయించారు.ఈ నెల 29 (సోమవారం)న అదనపు ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి ఒక ప్రత్యేక రైల్ సర్వీసును నడపాలని సూచించారు.

## గంటా చేతుల మీదగా ఆపస్ క్యాలెండర్ ఆవిష్కరణ




ఆనందపురం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం( ఆపస్ ) డైరీ,క్యాలెండరును ఆదివారం మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు అవనాపు అరుణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సేవలు గురించి పరిచయం చేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు అరుణ్ కుమార్, సుదర్శన్ పట్నాయక్, ఎం ఎన్ వి విశ్వనాధం,రామలక్ష్మి, సన్యాసి నాయుడు ,కరుణాకర్, శంకర్, కృష్ణయ్య,అప్పారావు, నారాయణ రావు, అప్పలనాయుడు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యం

**: విశాఖపట్నం స్టీల్ అండ్ సిమెంట్ డీలర్స్ అసోసియేషన్ (వి.ఎస్.సి.డి.ఏ ) అధ్యక్షులు గ్రంధి రాంజీ**

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: సభ్యుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి రాజీ పడకుండా చిత్తశుద్ధితో కృషి చేస్తామని విశాఖపట్నం స్టీల్ అండ్ సిమెంట్ డీలర్స్ అసోసియేషన్ (వి.ఎస్.సి.డి.ఏ ) అధ్యక్షులు గ్రంధి రాంజీ తెలిపారు. అసోసియేషన్ కు సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని ఓ స్టార్ హోటల్ లో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గం పదవీ బాధ్యతలను స్వీకరించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు గ్రంధి రాంజీ, కార్యదర్శి ఎం ఆర్ ప్రసాద్ రాజు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పట్ల ఎంతో విశ్వాసంతో ఎన్నుకున్న సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామన్నారు. సభ్యుల సంక్షేమమే తమ తొలి ప్రాధాన్యతని చెప్పారు. అసోసియేషన్ లో ఏ సభ్యుడికైనా వ్యాపారపరమైన సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సభ్యులకు అండదండగా ఉంటూ వారి వ్యాపార అభివృద్ధికి చేయూత అందిస్తామన్నారు. 25 సం.లుగా తమ అసోసియేషన్ విజయవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తమకు ప్రత్యేకంగా యార్డును కేటాయించాలని రాంజీ కోరారు. ప్రభుత్వం యార్డ్ కేటాయిస్తే డీలర్స్ అందరికీ ఎంతో ప్రయోజనం చేకూర్తుందని రాంజీ అన్నారు. యార్డు కోసం అసోసియేషన్ తరపున కృషి




చేస్తామని తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి ఎం ఆర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ సభ్యులందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు. వ్యాపార రంగంలో సభ్యుల ఎదుగుదల లక్ష్యంగా వారికి ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. తమకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే కమ్యూనిటీ హాలును నిర్మించుకుంటామని తెలిపారు. అనంతరం అసోసియేషన్ చైర్మన్ ఎం త్రినాధరావు అధ్యక్షతన అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి వి గిరీష్ నాయుడుతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

**జానపద నృత్యాలతో అబ్బురపరిచిన చిన్నారులు**



మధురవాడ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: విశాఖపట్నం జాతర శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీ సిద్ధియేంద్ర యోగి నృత్యాలయం చిన్నారులచే నిర్వహించిన కూచిపూడి మరియు జానపద నృత్యములు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గననాయక,మహాగణపతి, మూషికవాహన, వేయినామాల వాడు, బంగారు హారాలు, ప్రాణావాలయం,ఐగిరినందిని, ఓంశారవాణి, కోఈలారే జానపద గీతాలకు నృత్యాలు ప్రదర్శించారు.ఈ గీతాలకు సుమదా,మోహన, ఆశ్రిత, జస్విత,ఆశ్రిత, లలిత, లక్ష్మి, త్రివేణి,సౌమ్య చిన్నారులు నృత్య ప్రదర్శన చేసారు. ఈ గీతాలకు నృత్య దర్శకత్వం మోహనలక్ష్మి అందించారు. ఈ వివరాలను శిల్పారామం పరిపాలన అధికారి రమేష్ రెడ్డి ప్రకటన ద్వారా వెల్లడించారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- **మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**
- **నేటి నుండి రెవెన్యూ క్లినిక్ ప్రారంభం**
- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: విశాఖపట్నం కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం – పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.



### కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

### రెవెన్యూ క్లినిక్ ప్రారంభం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా రెవెన్యూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవిన్యూ క్లినిక్' ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలను ప్రత్యేకంగా స్వీకరిస్తామని ఈ కార్యక్రమంలో అందరు రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసిల్దార్లు పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్ కోరారు.

## బాణాల సేవలు అభినందనియం

**బాణాల కు ఘనంగా సన్మానం**



అక్కయ్యపాలెం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 44వ వార్డు పరిధి అక్కయ్యపాలెం హైవే గ్రీన్ పార్క్ ఏరియాలో వున్న పలు పార్కులను ఎంతో సుందరంగా, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసిన జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కార్పొరేటర్ ను స్థానికులు ఎస్ వి వి రాజు ఆధ్వర్యంలో పలువురు ఘనంగా సన్మానించారు. ఆదివారం సాయంత్రం అక్కయ్యపాలెం గ్రీన్ బెల్ట్ ఏరియా లో వున్న గుర్రాల పార్క్ లో జరిగిన సన్మానకార్యక్రమం లో పలువురు మాట్లాడుతు వార్డులో ప్రజల సమస్యలు ను అర్ధం చేసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న బాణాల శ్రీనివాస్ సేవలు మరువలేనివని ప్రశంశించారు.బాక్సింగ్, వాలిబాల్ జిమ్నాస్ట్, క్రికెట్, ఇంకా పలు ఆటల కోసం ఇక్కడి పార్కులను అభివృద్ధి చేయడం ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు.అనంతరం ఇందులో బాగాంగా విజయ్ ఆధ్వర్యంలో కర్ర స్వాము పిల్లలచే నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అడ్వకెట్ రమేష్, జగన్నాధం, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)

**- అర్జీలను మీ కోసం వెబ్ సైట్ లో కూడ నమోదు చేయవచ్చు**

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలొ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు (మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.



## విద్యుత్ వైర్లు తగిలి వరి పంటతో ట్రాక్టర్ దగ్ధం



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** వడ్డాది గ్రామంలో వరి పంటతో ట్రాక్టర్ దగ్ధమైంది. బొబ్బరి రాజు నాలుగు రోజుల క్రితం తన పొలంలో పండించిన వరి పంటను కోత కోశాడు. ఈ పంటను ఆదివారం ట్రాక్టర్ కి వెక్కించి పాక దగ్గరకు తీసుకు వెళ్తుండగా మార్గం మధ్యలో విద్యుత్ వైర్లు తగిలి షార్ట్ సర్క్యూట్ అయింది. మంటలు ఎక్కువ అవ్వడంతో ట్రాక్టర్ తొట్టె కాలిపోయింది. ఈ విషయాన్ని గమనించిన సమీప రైతులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన మంటలు అదుపులోకి రాలేదు. బొబ్బరి రాజు కు చెందిన ఎకరా వరి పంట తో పాటు విజయరామరాజుపేట కు చెందిన కాసినాయుడు ట్రాక్టర్ తొట్టె కాలిపోవడంతో మొత్తం లక్ష 20 వేలు వరకు నష్టం జరిగింది అని రైతు వాపోతున్నాడు. ప్రభుత్వ ఆదుకోవాలి అని బాధితులు ఆశిస్తున్నారు.

## నేడు విద్యుత్తు ఉండని గ్రామాలు

**అచ్చుతాపురం, డీసంబర్ 28, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: మండలంలో మంగళవారం పలు ప్రాంతాల్లో విధ్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు అనకాపల్లి జిల్లా ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్స్ ఈఈ కె.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జగ్గన్నపేట, దుప్పితూరు గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 4 గంటల వరకూ విధ్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో మకరజ్యోతి మహోత్సవాలు

**: కరపత్రాలు ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు**

**- మకర జ్యోతి మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్న కమిటీ**



**నర్సీపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో జనవరి 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్న 'మకరజ్యోతి మహోత్సవాల' కరపత్రాలను ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, అయ్యన్నపాత్రుడు ఆదివారం మూ. నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్పీకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 1983లో స్థాపించబడిన నర్సీపట్నం శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

**ఉత్సవాల వివరాలు:**

జనవరి 14 నుండి 16 వరకు: ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి స్వామివారికి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు జరుగుతాయి. జనవరి 15 (గురువారం): సాయంత్రం 5 గంటలకు కేరళ వాయిద్యాలు, భజన బృందాలతో స్వామివారి రథయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతుంది. రాత్రి 7 గంటలకు జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్, ఐజీ కె. సత్యనారాయణ, సంగీత దర్శకుడు కోటి, గాయకుడు మనో, సినీ నటుడు శ్రీ సత్యసాయి శ్రీనివాస్, సినిగాయకుడు దొంతం శెట్టి ధీరజ్, మా టివి సింగర్ జీ.వి. శ్రీకీర్తి లకు సన్మానం కార్యక్రమం., శ్రీ గజముఖ నృత్య అకాడమీ వారిచే క్లాసికల్ డ్యాన్స్ ప్రదర్శన ఉంటుంది.రోషన్ లాల్ ఆర్కెస్ట్రా వారి చే సినీ సంగీత విభావరి, జనవరి 16 (శుక్రవారం): రాత్రి 7 గంటలకు ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ పండు మాస్టర్, పల్సర్ బైక్ ఝాన్సీ, మణికంఠ, రిషిఖ, జబర్దస్త్ మరియు ఢీ-20 ఫేమ్ ఆర్టిస్టులతో బాలు రైడర్స్ ఆధ్వర్యంలో "డాన్స్ బేబీ డాన్స్" కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు, టి.డి.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ దంపతులు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ దంపతులు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో విచ్చలవిడిగా మందుల విక్రయాలు

**- ఫార్మాసిస్టులు లేకుండానే అమ్మకాలు - కొరవడిన పర్యవేక్షణ - నిషేదిత మందులపై నియంత్రణ ఏదీ ? - మామ్ముళ్ల మత్తులో జోగుతున్న జిల్లా ఔషధ నియంత్రణ శాఖ**



**అనకాపల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రజల ఆరోగ్యాలతో ఔషధ నియంత్రణ శాఖ ఆడుకుంటుంది. జిల్లా లో సుమారు వెయ్యి వరకు మెడికల్ షాపులు ఉన్నాయి. వీటిలో కేవలం పది శాతం మాత్రమే నిబంధనలు ప్రకారం అమ్మకాలు జరుగుతున్నాయి. మిగిలిన 90 శాతం మెడికల్ షాపులలో ఫార్మాసిస్టులు లేకుండానే అమ్మకాలు జరుగుతుండడం విశేషం. మందుల షాపుల్లో ఉఃడాల్సిన ఫార్మాసిస్ట లు కేవలం కాగితాలపైనే తప్ప వాస్తవంగా కనిపించరనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. అలాగే మందుల అమ్మకాలకు సంబంధించి ఎటువంటి రికార్డు లు మెయింటెన్ చేయడం కానీ కొనుగోలుదారులకు బిల్లులు ఇవ్వడం కానీ జరగడంలేదనే విమర్శలు సైతం ఉన్నాయి. గడచిన ఐదేళ్లలో జిల్లాలో పెరిగిన మందుల అమ్మకాలపై, మందుల సరఫరాపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపితే విస్తు గొలిపే అంశాలు వెలుగులోకి వస్తాయని అంటున్నారు. డ్రగ్ సరఫరా, అమ్మకాలు, పంపిణీ, నియంత్రణ వంటి అంశాలను సంబంధిత అధికారులు పూర్తిగా గాలికోదిలేసారని విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి అక్షర తేడాతో బ్రాండులను తలపించే వాటిగా డ్రగ్స్ క్వాంటిటీలో స్వల్ప మార్పులు మార్చి తయారు చేసి సరఫరా చేస్తున్నా జిల్లా ఔషధ నియంత్రణ శాఖ ఔదార్యం ప్రదర్శిస్తోంది. మందుల దుకాణాలలో దొరికే ఔషధాలు నాణ్యమైనవేనా? హానికరమైన మందులకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ చూస్తున్నారా? స్వచ్ఛమైన మందులు సరఫరాపై జిల్లా అధికారుల పర్యవేక్షణ జరుగుతుందా? కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మందుల అమ్మకాలు జరుగుతున్నాయా ? అలా చేయని వారిపై చర్యలేవి? డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం-1940, డ్రగ్స్ (ధరల నియంత్రణ) ఉత్తర్వులు, ఇతర సంబంధిత చట్టాలను అమలు చేయడం, ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత కీలకమైన చర్యలను చేపట్టడం లేదనే విమర్శలు సైతం లేకపోలేదు. జిల్లా అధికారుల తీరుపై రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని విశ్వసనీయ సమాచారం. జిల్లా కలెక్టర్ కీలకమైన ఈ అంశాలపై దృష్టి సారించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస పత్రం అందించిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అన్నివేళలా అండగా నిలుస్తుంది కార్యకర్తలే అని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి అన్నారు. కార్యకర్తల సంక్షేమాన్ని గుర్తిస్తూ ఉత్తమ కార్యకర్త సుపరిపాలన తొలి అడుగులో భాగంగా వారికి పార్టీ తరపున ప్రశంసా పత్రాన్ని అందిస్తున్నామని ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ములకలాపల్లి గ్రామానికి చెందిన చామంతుల సన్యాసిరావు(బాలు), ఏ. కొత్తపల్లి గ్రామం నుంచి పెద్దాడ ఏరుకు నాయుడు, ఎం అలమండ గ్రామం నుంచి రెడ్డి గోవింద, ముషిడిపల్లి బొడ్డు వెంకటరావు, మారేపల్లి ఆవుగడ్డ భరద్వాజ్, నాగయ్యపేట కర్రి దేముళ్ళు, వాకపల్లి గుమ్మడి సాయి బాబా, బోయిలకింతాడ కొమర సన్యాసినాయుడు, ముషిడిపల్లి ఎలమంచిలి సతీష్ లకు వీరందరికీ ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను ఆదివారం ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ చామంతుల వెంకన్నదొర, గ్రామ శాఖ అధ్యక్షుడు చామంతుల సంజీవ్, గ్రామ శాఖ కార్యదర్శి చామంతుల జగ్గారావు, బూత్ కన్వీనర్ ఇల్లపు అచ్చం నాయుడు, పతివాడ రాంజీ తదితరులు పాల్గొన్నారు.




# వ్యాన్ ఢీకొట్టడంతో ఒకరికి గాయాలు.

**సీతానగరం డిసెంబర్ 28 మేజర్ న్యూస్ :** మండలంలో ఆదివారం నాడు సైకిల్ పై వస్తున్న వ్యక్తిని వెనక నుండి వచ్చిన వ్యాన్ ఢీకొట్టడంతో గాయాలు తగిలాయి ఈ సంఘటనపై సీతానగరం ఎస్సై ఎం రాజేష్ అందించిన వివరాలు ప్రకారం మండలంలో బొబ్బాది తవిటి నాయుడు అనే వ్యక్తి సైకిల్ పై సిల్వర్ పాత్రలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ ఆదివారం నాడు బొబ్బిలి నుంచి సీతానగరం వైపు వస్తుండగా ఉదయం సుమారు ఆరున్నర గంటల సమయంలో లచ్చయ్యపేట గ్రామం దగ్గరకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న ఒక వ్యాన్ సైకిల్ ని ఢీకొట్టడంతో వెంకటరమణా రోడ్డుపై పడడంతో అతనికి చేతులకి కాళ్ళకి దెబ్బలు తగిలేయని అతన్ని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొని వెళ్లారని గాయపడిన వ్యక్తి యొక్క తమ్ముడైన బొబ్బాది తవిటి నాయుడు ఈ మేరకు ఫిర్యాదు చేయడం జరిగిందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# భక్తి శ్రద్ధలతో ధనుర్మాస "మేలుకొలుపు"కార్యక్రమం

తెర్లి ఎల్లమునాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం

ఆధ్యాత్మిక నింపుతున్న "మేలుకొలుపు"

భజన కీర్తనలు పాడుతూ మేలుకొలుపు...



**గరుగుబిల్లి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** ధనుర్మాసం సందర్భంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో మేలుకొలుపు కార్యక్రమంను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈమేరకు తెర్లి ఎల్లము నాయుడు ఆధ్వర్యంలో భజన బృందం సభ్యుల ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమంను ధను ర్మాసం నెల రోజులు నిర్వహిస్తున్నారు. మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆయా వీధులలో హరినామ సంకీర్తనలతో హరే రామ హరే కృష్ణ శ్రీనారాయణ గోవింద అంటూ భజన కీర్తనలు పాడుకుంటూ మేలుకొలుపు కార్యక్రమంను నిర్వ హిస్తున్నారు. ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు కార్యక్రమంను ప్రతిరోజు తెల్లవారు ఝాము నుండి ఆయా విధుల్లో భజన కీర్తనలు పడుకుంటూ మేలుకొలుపు కార్యక్రమం జరుగు తోంది. ధనుర్మాసం నెలరోజులు మేలుకొలుపు కార్యక్రమంను నిర్వహిం చడం జరుగు తుందని తెర్లి ఎల్లమునాయుడు పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో భజన బృందం సభ్యులు మర్రాపు సూర్యనారాయణ, చింతాడ చలం, గంట సింహాచలం, లచ్చుపతుల చిన్నా రావు, లచ్చిపతుల రామ్మూర్తి, లచ్చి పతుల ఉమ, మర్రాపు సత్యమనాయుడు, కిర్ల గౌరు, తాబేలు శంకర్రావు, భోగిల అప్పలనాయుడు, గొట్టిపిల్లి సూర్యం, గొట్టిపిల్లి రాము, గంట అనిల్, మరడాన కార్తీక్, మర్రాపు గౌరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 31న తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు

ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి

లెక్కింపు కార్యక్రమంలో ఆసక్తి ఉన్న భక్తులు,సేవకులు పాల్గొనాలి



**గరుగుబిల్లి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోట పల్లి గ్రామం లోని పవిత్ర నాగా వళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వెంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్య క్షేత్రం శ్రీవెంకటేశ్వర మరియు శ్రీకోదండరామస్వామి వారి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం ఈనెల వ తేదీన చేపట్ట నున్నామని దేవస్థానం కార్య నిర్వ హణ అధికారి బండ్లమూడి శ్రీని వాస్ వెల్లడించారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. దేవస్థానం కార్యనిర్వ హణ అధికారి పర్యవేక్షణలో ,గ్రామ పెద్దల సమక్షం లో ఈహుండీల లెక్కింపు కార్యక్రమ మును చేపట్టనున్నామన్నారు. భక్తులు మరియు సేవకుల సహకా రంతో హుండీలు తెరచి లెక్కించ నున్నామన్నారు. ఈలెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు పంచె, కండువా ధరించి ఉదయం 8 గంటలకు తోటపల్లి దేవస్థానంకు హాజరు కావలసి ఉంటున్నారు.అదే విధంగా ముందుగా దేవస్థానం కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఈసందర్భంగా ఈవో బండ్లమూడి శ్రీనివాస్ కోరారు.

# "ముస్తాబు"లో పరిశుభ్రత పాటించే విద్యార్థులకు ప్రోత్సాహం

**- కలెక్టర్ పిలుపుమేరకు తిరుమల సాయి హైస్కూల్లో "ముస్తాబు" - బహుమతులు అందజేసిన కరస్పాండెంట్ రౌతు సరళకుమారి**



గరుగుబిల్లి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్:పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరిశుభ్రత అలవాట్లు నేర్పించేందుకు"ముస్తాబు" కార్యక్రమ మును అమలు చేయాలని ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జియ్యమ్మవలస మండలం పెదమేరంగి జంక్షన్‌లోని శ్రీ తిరుమల సాయి హైస్కూల్‌లో కార్యక్రమమును విజయవంతంగా నిర్వహిస్తున్నారు.విద్యార్థుల్లో వ్యక్తి గత పరిశుభ్రత,మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచే లక్ష్యముతో శ్రీ తిరుమల సాయి హైస్కూల్లో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమమును విజయవంతం చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్ర మంలో భాగముగా సోమవారము నుంచి శనివారం వరకు తరగతులు వారీగా విద్యార్థుల యొక్క ముస్తాబు, పరిశుభ్రతను పరిశీలిం చిన అనంతరం ప్రతి తరగతికి ఒక విద్యార్థిని ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని శ్రీ తిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి వెల్లడించారు. విద్యార్థులకు రోజు వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటుగా మార్చడంతో పాటు భోజనంకు ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుక్కునేలా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ముస్తాబు కార్యక్రమంలో విద్యార్థులను ప్రోత్స హించడంతో పోటీ తత్వం పెరిగి ప్రతిరోజు చక్కగా తయారై పాఠశాల కు వస్తున్నారని కరస్పాండెంట్ రౌతు సరళకుమారి పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమంలో ప్రతి తరగతికి ఒక విద్యార్థిని ఎంపిక చేసి బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో శ్రీతిరుమల సాయి హైస్కూల్ అకడమిక్ కోఆర్డినేటర్ రౌతు వెంకటరమణ, ప్రిన్సిపాల్ సతివాడ శంకర్రావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరుగు సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు పిలుపునిచ్చారు. ఆదివారం పాలకొండ మండల కేంద్రంలో సిఐటియు అఖిల భారత మహ సభలు జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వలన కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మిక హక్కులను హరించే విధంగా నూతనంగా లేబర్ కోడ్ల ను ప్రవేశపెట్టి కార్మిక వర్గంపై తీవ్ర భారం మోపారని అన్నారు.. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం ద్వారా సామాన్య ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు కూడా లేకుండా చేస్తున్నారని విమర్శించారు .. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్ట పెట్టేందుకు ప్రభుత్వ రంగాన్ని బలహీన పరుస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా నికరమైన పోరాటాలు నిర్వహించేది సిఐటియు అని అలాంటి సిఐటియు అఖిలభారత మహాసభలు మన ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల జయప్రదా నికి కార్మిక వర్గం, ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్ర మంలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గేదెల సత్యం ప్రధాన కార్యదర్శి ఎద్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలకొండ మండలంలో రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారానికి రైస్ మిల్ కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు వివిధ రైస్ మిల్ కార్మికులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం జిల్లాలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**పార్వతీపురం, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహన్ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 141 సంవత్సరాలు పూర్తి చేసుకుని భారతదేశంలో పేదల పక్షాన పోరాటం చేస్తూ భారత ప్రజల మన్ననలు పొందుతూ ఎంతోమంది పేదలకు ఆసరాగా నిలబడిందని తెలిపారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో, మల్లికార్జున ఖర్గే గారి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని 2029 వ సంవత్సరంలో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఎన్నుకోబడతారని తెలిపారు.ఎన్నో ప్రజాదరణ పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని గుర్తు చేశారు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షులు వైయస్ షర్మిల నాయకత్వంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, నియోజకవర్గం ఓబిసి సెల్ అధ్యక్షులు సిరసపల్లి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లాసింగు రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు పాడి నారాయణరావు, పుచ్చల ప్రసాద్, బొంత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# పరిశుభ్రత అందరి బాధ్యత




**బాడంగి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** మండలంలోని పూడి వలస గ్రామంలో బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదివారం క్లీన్ ఇండియా గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ డ్రీమ్ ఇండియా స్వచ్ఛ్ భారత్ స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత అందరు బాధ్యతని దానితోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి సూర్యనారాయణ అన్నారు ఇంటింటికి ఒక మొక్క నాటాలని దానిని సంరక్షించవలసిన బాధ్యత కూడా తీసుకోవాలని గ్రామస్తులకు తెలియ పరిచారు. అనంతరం వాలంటీర్లు గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు దీనిపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

## దివ్యాంగుల వనరుల కేంద్రానికి బీరువా విరాళం



**బాడంగి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీ పాఠశాలలో ఉన్న సెకండరీ దివ్యాంగుల వనరుల కేంద్రానికి రామ భద్రపురం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు కర్రి శ్రీనివాసరావు మానవతా దృక్పథంతో రూ.15 వేల విలువైన బీరువాను సొంత ఖర్చులతో విరాళంగా అందజేశారు. ఈ బీరువాను ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయుడు మాట్లాడుతూ దివ్యాంగుల విద్య, పునరావాస కార్యక్రమాల నిర్వహణకు ఇటువంటి సహకారం ఎంతో అవసరమని తెలిపారు. శ్రీనివాసరావు చేసిన సేవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని హెచ్ఎం దత్తి సత్యన్నారాయణతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## 31న ద్వాదశ దేవాలయ భూములకు బహిరంగ వేలం



**పూసపాటిరేగ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవాలయాల పరిధిలో ఉన్న భూములకు టెండర్ కం బహిరంగ వేలం పాట ఈనెల 31న నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ గణపతి తదితర దేవాలయములో వివిధ సర్వే నంబర్లకు మెట్టు416/5 ఎ1.10 సెంట్లు పల్లం 280/1-067 సెంట్లు281/4-006 సెంట్లు భూమికి బహిరంగ వేలం పాట నిర్వహించనున్నందున ఆరోజు ఉదయం 10 గంటలకు శ్రీ గణపతి దేవాలయంలో మూడు సంవత్సరములకు కౌలు చేసుకొనుటకు బహిరంగ వేలం పాటజరుగుతుందన్నారు. వేలంలో పాల్గొన్నవారు వివరాల కొరకు నెంబర్ 994848 0807 సంప్రదించాలని ఈవో శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

### - 30న ఉదయం 5 గంటలు నుంచి 7.30 వరకూ ఉత్తర ద్వారా దర్శనం
### - 8 గంటలకు మెట్లోత్సవం, గిరిప్రదక్షిణ - హాజరు కానున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి





**నెల్లిమర్ల, డిసెంబరు 28, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్య క్షేత్రం రామతీర్థంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు దేవాదాయశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా సీతారామ చంద్ర ప్రభువు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవితో పాటు ప్రముఖులు హాజరు కానున్నారు. ఉదయం 5:00 నుండి 7:30 వరకు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తారు. భక్తులు ఇది మోక్ష దాయకమని నమ్ముతారు. స్వామివారిని పల్లికిలో వేంచేపు చేసి తిరువీధి మహోత్సవం జరిపిస్తారు. నీలాచలం కొండవద్దకు ఊరేగింపుగా తీసుకెళతారు. గోపూజ నిర్వహిస్తారు. అనంతరం ప్రతి మెట్టుకు పసుపు రాసి బొట్టు పెట్టి మెట్లోత్సవం జరిపిస్తారు. 9 గంటలకు గిరి ప్రదక్షిణ కార్యక్రమం మొదలపెడతారు. సుమారు 8 కిలో మీటర్ల దూరం ఉండే నీలాచలం పర్వతం చుట్టూ స్వామివారిని ప్రదక్షిణ గావిస్తారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయిరాం ఆచార్యులు మాట్లాడుతూ గిరిప్రదక్షిణ చేయడం వల్ల జీవితంలో ప్రతి వ్యక్తి చేసే పాపం తొలగి పుణ్యం లభిస్తోందన్నారు. ఉత్తర ద్వారా దర్శనం, మెట్లోత్సవం, గిరిప్రదక్షిణ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణా కటాక్షాలకు, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# హ్యాట్సాఫ్ పైలా విగ్నేష్... ఉత్తమ బ్యాట్స్ మాన్‌గా విజేత ..

### అండర్-14 క్రికెట్ టోర్నమెంట్‌లో మంత్రుల సమక్షంలో అభినందనల వెల్లువ




**తెర్లాం డిసెంబర్ 28 (మేజర్ న్యూస్) :** ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన అండర్ 14 అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా విజయనగరం జిల్లా జట్టు నుంచి పైల విగ్నేష్ అత్యంత ప్రతిభ కనబరచి ఉత్తమ బ్యాట్స్మెన్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విగ్నేష్ పైల ప్రతిభను గుర్తించిన ఎంఎస్ఎం ఈ సర్ఫ్ ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాలు శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అదేవిధంగా విజయనగరం జిల్లా పార్లమెంటు సభ్యులు కలిసెట్టి అప్పలనాయుడు పైలా విఘ్నేష్ ప్రతిభను గుర్తించి ఆ చిరంజీవికి ఆశీస్సులు అందించారు. అదేవిధంగా జిల్లా ఎమ్మెల్యే పూసపాటి అతిథి విజయలక్ష్మి ఆమె కూడా ఆ చిరంజీవిని ఆశీర్వదిస్తూ అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన చిరంజీవి పైలా విగ్నేష్ జాతి స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ లో ఆడి ఉత్తమ బ్యాట్స్మెన్ గా ఎదగాలని వారు ఆకాంక్షించారు. పైలా విగ్నేష్ విజయం పట్ల తెర్లాం మండల ప్రజా ప్రతినిధులు అధికారులు సర్వత్ర హర్ష వ్యక్తం చేసి ఆ చిరంజీవిని ఆశీర్వదించారు. ముఖ్యంగా ఆ చిరంజీవి తల్లిదండ్రులను మండల ప్రజలు అభినందనలు తెలిపి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి జాతీయస్థాయికి పంపించేలా వారికా శక్తిని భగవంతుడు ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకున్నారు.

## కోటపాడులో బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం రాష్ట్రస్థాయి సమావేశం





**పూసపాటిరేగ, డిసెంబరు 28, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి బ్రాహ్మణ అర్చక పురోహిత రాష్ట్రస్థాయి సమావేశం విశాఖపట్నం జిల్లా కే కోటపాడు లో ఆదివారం జరగక సమావేశానికి జిల్లా బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం కమిటీ సభ్యులు వెళ్లడం జరిగింది. ఈ సమావేశంలో బ్రాహ్మణ అర్చక పురోహితుల సమస్యల గురించి రాష్ట్ర స్థాయి పెద్దల అయిన ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి, హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వేదుల సూర్యప్రభ, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్ రాపర్తి కన్నా, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూర్వసుల రామశాస్త్రి లకు తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో బ్రాహ్మణ జాతి ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించారు. రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణ బంధువులంతా ఐకమత్యం కోసం ప్రతి జిల్లాలోనూ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం కార్యవర్గ సభ్యులను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర స్థాయి పెద్దలతో అధికారికంగా బాధ్యతలను ప్రకటించి అధికార నియామక పత్రాలను అందించడం జరిగింది. అధికార బాధ్యతలలో భాగంగా విజయనగరం జిల్లా అధికార ప్రతినిధిగా వాడ్రేవు నాగరాజు శర్మ, అధ్యక్షుడిగా మర్ల రవికుమార్, ప్రత్యేక సలహాదారులుగా ఇనగంటి సురేష్ శర్మ, ప్రధాన కార్యదర్శి లొల్ల రమేష్ శర్మ, కోశాధికారి జి ఎం ఎస్ అగస్త్య శర్మ, ఉపాధ్యక్షుడు నరెడ్ల వెంకటప్రసాద్ శర్మ, సహాయ కార్యదర్శి గిరి సంతోష్ కుమార్ శర్మ, కార్యనిర్వాహక కార్యదర్శి పుట్రేవు సిద్ధార్థ శర్మ, మరియు కార్యవర్గ సభ్యులు దొంతుకుర్తి సాయి శర్మ, కుక్కర్ సూర్య తేజ శర్మ అధికారి బాధ్యతలు రాష్ట్ర స్థాయి పెద్దల చేతుల మీదుగా స్వీకరించారు. వీరంతా విజయనగరం జిల్లాలో ఉన్న బ్రాహ్మణుల ఐకమత్యానికి మరియు బ్రాహ్మణ జాతి అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

## సతివాడలో క్రికెట్ పోటీలు ప్రారంభం



**నెల్లిమర్ల, డిసెంబరు 28, మేజర్ న్యూస్ :** మండలంలో సతివాడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. సంక్రాతి సందర్భంగా ప్రీమియర్ లీగ్ -5 క్రికెట్ పోటీలు ఎంపిటిసి రెడ్డి సత్యనారాయణ, గ్రామనాయకులు పెద్ద కోరాడ శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతియేటా సంక్రాతిని పురస్కరించుకుని గ్రామస్తులు, యువత క్రికెట్ పోటీలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందని చెప్పారు. ఈ ఏడాది కూడా ప్రీమియర్ లీగ్ -5 క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే మండల స్థాయిలో పోటీలు నిర్వహించి సంక్రాతి రోజున విజేత జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింటపల్లి శ్రీనివాసరావు, ఆల్తి నల్లిబాబు, మీసాల చిన్న, చందక నర్సింహులు, గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

## గౌరమ్మ ఉత్సవాల సందర్భంగా బైటో భజన



**లక్కవరపు, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని రెల్లి గౌరమ్మ పేట గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 30 మంగళవారం శ్రీ కాకుళంకి చెందిన భయటో భజన గాయకుడు కవి రావాడ అప్పల దాసు మనువడు కుంచి దాసు బాబు డంకాల దుగ్గివల్స గ్రామం బృందం చే ఏకాదశి రోజు రాత్రి గ్రామం లోని కమ్యూనిటీ భవనం వద్ద బైటో భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని కార్యక్రమం నిర్వాహకులు శ్రీ రామ భజన బృందం సభ్యులు తెలిపారు అక్టోబర్ నెల నుంచి అమ్మ వారి ఉత్సవాలు భక్తి శ్రద్ధ లతో నిర్వహించడం జరుగుతుంది అని సంక్రాతి వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి అని అంత వరకు మేలు కొలుపు ఇతర సంస్కృతిక భక్తి కార్యక్రమాలు గ్రామం లో పెద్దలు యువత ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.

# శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశి "ముక్కోటి"ఏకాదశి

**- ప్రముఖ జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మ - ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినం**

**- సనాతన ధర్మములో ముక్కోటి ఏకాదశి చాలా పర్వదినం**





**గరుగుబిల్లి,డిసెంబర్ 28, మేజర్ న్యూస్ :** ఈమాసంలో వచ్చే శుక్ల పక్ష ఏకాదశిని వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అని ఈముక్కోటి ఏకాదశి నాడు వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడతాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినం నాడు ఉత్తర ద్వారం ద్వారా భక్తులు వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటారు.. వైష్ణవ ఆలయాలు భక్తులతో కటకట లాడే సమయం ధనుర్మాసం...ఈపవిత్ర మైన నెలలోనే వైకుంఠ ఏకాదశి కూడా వస్తుంది...మిగిలిన ఏకాదశి, తిథులతో పోలిస్తే ముక్కోటి ఏకాదశిని ఓపర్వదినంలా చేయడం జరుగు తుందని వేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద, సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మీ నరసింహశర్మ వెల్లడించారు.ఈనెల 30వ తేదీ మంగళవారం ముక్కోటి ఏకాదశి విశిష్టత గురించి ప్రముఖ జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బ లక్ష్మీనరసింహశర్మ భక్తులకు వివరించారు.

మార్గశిరం విష్ణువుకు అత్యంత ప్రీతికరమైందని ఈనెల లోనే ధనుర్మాసం మొదలవుతుందని తెలిపారు ధనుర్మాసంలోనే వైకుంఠ ఏకాదశి కూడా వస్తుందని నెలకు రెండు చొప్పున ఏడాదికి ఇరవై నాలుగు ఏకాదశి తిథులు వస్తాయని పేర్కొన్నారు.మిగిలిన వాటితో పోలిస్తే సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశిగా పిలవడం జరుగుతోందన్నారు.

ఈరోజున వైకుంఠ ద్వారాలు తెరుచుకుని ఉంటాయని శ్రీమహావిష్ణువు గరుడ వాహనంపైన మూడు కోట్ల దేవతలతో కలిసి భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగు తుందని పురాణాలు చెబుతున్నా యన్నారు.ముక్కోటి ఏకాదశి మంగళవారం నాడు వచ్చిందని ఈరోజు చాలా పర్వదినమని శ్రీ మహావిష్ణువుని దర్శిస్తే ఏడు జన్మల పాపములు పోతాయని మరియు మోక్షము లభిస్తుందని విష్ణు పురాణాలు చెబుతున్నాయని శ్రీవేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ తెలిపారు.ఉత్తర ద్వారము ద్వారా దర్శనం చేసుకున్న తన భక్తులను అనుగ్రహించి వారి పాపములను పోగొట్టి ముక్తిని ప్రసాదిస్తారని పురాణాలు చెబుతున్నాయన్నారు. ముక్కోటి ఏకాదశి నాడు చాలా మంది భక్తులు ఉపవాసం ఉండడంతో పాటు విష్ణు సహస్ర నామ పారాయణం చేస్తారన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున పేదలకు అన్నదానము మరియు వస్త్రదానం చేస్తే చాలా పుణ్యమని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనర సింహశర్మ వివరించారు.సనాతన ధర్మములో ముక్కోటి ఏకాదశి చాలా పర్వదినంగా భావిస్తారని తెలిపారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు : గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు





**గరుగుబిల్లి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంలో భాగంగా పలు కార్యక్రమా లు నిర్వహించారు.చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థు లకు చదువుపై ఆసక్తి కలి గించడంతోపాటు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.

గ్రంథాలయములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు.ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయం నిర్వాహకులు మధుసూదన రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సుజయ్ నాయన



**రామభద్రపురం, డిసెంబరు 28 (మేజర్ న్యూస్) :** మండలంలో ఇటీవల మృతిచెందిన కొండకెంగువ మాజీ సర్పంచ్ కంచుబిల్లి అప్పారావు, సాలూరు సమితి మాజీ ప్రెసిడెంట్ గంటా తిర పతిరావు కుటుంబాలను మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్-2, అటవీ కార్పొరేషన్ చైర్మన్ సుజయకృష్ణరంగారావు పరామర్శించారు. ముందుగా కొండకెంగువ గ్రామం వెళ్లి అప్పారావు భార్య, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి పార్టీపరంగా తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండకెంగువ సర్పంచ్ కంచుబిల్లి సుజాత, టీడీపీ నాయకులు పైడిపునాయుడు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు, ఎంపిటీసీలు వసంతుల తిరుపతిరావు, భవిరెడ్డి చంద్రా, టీడీపీ నాయకులు చొక్కాపు రామారావు, వసంతుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బూసాయవలస గ్రామానికి వెళ్లి గంటా తిరుపతిరావు భార్య రవణమ్మ, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ప్రాంతంలో గంటా తిరుపతిరావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో ఉన్నతంగా వ్యవహరించిన గంటా తిరుపతిరావు మృతి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, టీడీపీ నాయకులు మడక తిరుపతినాయుడు, చింతల రామకృష్ణ, క ర్రోతు తిరుపతిరావు, రొంపల్లి ఎంపిటీసీ భవిరెడ్డి శంకరరావు, ముచ్చర్లవలస సర్పంచ్ కనిమెరక శంకరరావు, మండల టీడీపీ అధ్యక్షులు కరణం విజయభాస్కరరావు, మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే గంటా తిరుపతిరావు కుటుంబాన్ని మాజి ఎంపి బెల్లాన చంద్రశేఖరరావు, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యలు కూడా పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం

**- ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి**

**- ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేయాలి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కారం నిమిత్తం మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో సోమ వారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడించారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రతి సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈమేరకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేయాలని తెలిపారు ప్రజల సమస్యలు తెలియజేసిన సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టనున్నామని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కళావతి పుట్టినరోజు వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకొండ పట్టణ వైకాపా అధ్యక్షులు వెలమల మన్మధ రావు ఆధ్వర్యంలో టౌన్ పార్టీ నాయుకులు కళావతి పుట్టినరోజు సందర్భంగా వండువ గ్రామంలో ఘనంగా వేడుకలు చేశారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ పుట్టినరోజు వేడుకలలో కౌన్సిలర్లు కడగల రమణ, కోడెం విజయకుమార్, భాసూరు కాంతారావు, అయ్యప్ప శంకర్, టేకి రామకృష్ణ, దుంపల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.కోటలో నియోజకవర్గ స్థాయి జనసేన ఆత్మీయ సభ



**లక్క వరపు కోట డిసెంబర్ 28 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండలంలో శ్రావణి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఐదు మండలాల ఆత్మీయ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిది గా నియోజవర్గ నాయకులు శృంగవరపుకోట సమన్వయకర్త వబ్బిన సత్యనారాయణ జనసేన సీనియర్ నాయకులు కొండలరావు వబ్బిన సన్యాసినాయుడు ఐదు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమము లో పాల్గొన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గం లో జనసేన పార్టీ బలోపేతం అలాగే స్థానిక సంస్థల ఎన్నికల పై చర్చించి ఏ విదంగా ముందుకు వెళ్ళాలి అనే దిశా నిర్దేశం ముఖ్య నాయకులు జనసైనికులకు చేయడం జరిగింది జన సైనికులకు స్థానిక సంస్థ ల ఎన్నికల్లో అవకాశం వచ్చిన చోట శక్తి వంచన లేకుండా కృషి చేసి విజయం సాదించాలి తద్వారా ప్రజల్లోకి పార్టీ ని తీసుకొని వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని నియోజకవర్గం నాయకులు ఒబ్బిన సత్యనారాయణ అలాగే సీనియర్ నాయకులు సూచించారు ఈ కార్యక్రమంలో, వీర మహిళలు ఇతర జనసేన నాయకులు కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** కసింకోట డిపి అండ్ జెడ్పీ హైస్కూల్ 1992బి93 టెన్త్ బ్యాచ్ పూర్వపు విద్యార్థులు అనకాపల్లి మండలం సత్యనారాయణమూర్తి దేవస్థానం వద్ద ఆదివారం కలిశారు. సుమారు 33 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థులంతా ఒకచోటకు చేరారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వక విద్యార్థుల్లో ఆర్థికంగా వెనకబడిన వారికి సహాయం చేయాలని తీర్మానం చేశారు. ఇందుకోసం శాశ్వత నిధి స్వీకరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థుల కమిటీ సభ్యులు మల్ల రాంబాబు, దాడి ఉదయ్ కుమార్, మేడిశెట్టి నూకరాజు, పే లూరి గణేష్, నంబారు రమణ, భరిని కాన సింహాచలనాయుడు, కోన గంగరాజు, చెల్లిబోయిన బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫరెవర్ మిస్ ఇండియా 2025 కిరీటం పొందిన నీహారిక



**విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** జీ స్టూడియోస్, జైపూర్ రాజస్థాన్ వద్ద నిర్వహించిన గ్రాండ్ ఫినాలే ఫరెవర్ స్టార్ ఇండియా అవార్డ్స్ (ఎఫ్ ఎస్ ఐ ఏ) వేడుకలో నిహారిక బేతనపల్లి ఫరెవర్ మిస్ ఇండియా కిరీటం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎఫ్ ఎస్ ఐ ఏ నేషనల్ ఫినాలేలో ఫరెవర్ మిస్ టీన్, ఫరెవర్ మిస్ యూనివర్స్, ఫరెవర్ మిస్ ఇండియా మరియు ఫరెవర్ మిస్సెస్ వంటి ప్రముఖ విభాగాలలో పాల్గొనడం జరిగిందని ఫరెవర్ స్టార్ ఇండియా సీ ఈ ఓ రాజేష్ అగర్వాల్ మరియు డైరెక్టర్ జయ చౌహాన్ సారధ్యంలో ఫరెవర్ స్టార్ ఇండియా అవార్డ్స్ జీ స్టూడియోస్‌లో 21 డిసెంబర్ 2025న బ్రహ్మాండంగా నిర్వహించారన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఒక అందాల పోటీ. ఈ పోటీ కొరకు సుమారు 10,000 నామేనేశాన్లు రావటం జరిగినది. వాటిలో 105 మంది ఫినాలే లు ఎంపిక చేయబడ్డారన్నారు.

# పాతపాడు , లబ్బ రోడ్లు కి నిధులు మంజూరు చేయండి

**- ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు లోతుగెడ్డ వినతి పత్రం అందజేత**



**కొత్తూరు, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నివగాం పాతపాడు రోడ్డు, లబ్బ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని మండల పరిషత్ నాయకులు యల్ తులసీ వర ప్రసాద రావు ఆధ్వర్యంలో నివగాం ఎంపిటిసి ప్రతినిధి బిల్లింగి సంజీవరావు, ఇరపాడు దేశం నేతలు కోయిలాపు సంజీవరావు, శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు. గత కొంత కాలం నుండి మారామత్తులు లేక పోవడం తో ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారని వారు ఎమ్మెల్యే కు వివరించారు. ఈ రెండు రోడ్లు దుస్థితి ఐటిడిఏ పీఓ తో ఫోన్లో మాట్లాడి వీలైనంత త్వరలో.

# కేంద్రమంత్రిని కలసిన జిల్లా మాజీ అధ్యక్షులు కలమట



**కొత్తూరు, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు ను ప్రజా సధన్ లో మాజీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా దేశం పార్టీ అధ్యక్ష పదవి వద్దన్న తర్వాత, అధిష్టాన వర్గం నూతన అధ్యక్షులు ని నియమించిన పిమ్మట కలమట వెంకటరమణ మొదటి సారిగా కలసి మాట్లాడారు. ఆయనతో పాటు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఉన్నారు. వీరి ముగ్గురు కలయిక ప్రాధాన్యత సంతరించుకోంది.

# పద్మశాలి సంఘం ఆత్మీయ కలయిక



**సంతబొమ్మాళి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి గ్రామంలో ఆదివారం పద్మశాలి సంఘం కులం ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఆ కులం నుంచి నూతనంగా సంతబొమ్మాళి మండలం పిఎసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన కూచెట్టి కాంతారావు ను, ఆ సంఘ నాయకులు ప్రముఖులు శాలువలు, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. కులంలో ఉన్నత పదవులు పొందిన వారికి సన్మానం చేశారు. కులం ఐకమత్యం అభివృద్ధి కోసం చర్చించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విందు భోజనం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి సంఘ నాయకులు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. సుమారు 3000 మంది కలయికలో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు కూచెట్టి భాను ప్రకాష్, పప్పు కృష్ణారావు, కూచెట్టి కృష్ణారావు, కానూరి ఆనందరావు, దూబ శంకర్, మొండి రాము, దూబ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు దుస్తులు పంపిణీ



**నర్సీపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం చుట్టుపక్కల ప్రాంతంలోని సుమారు 50 మంది అనాధ పిల్లలకు అవసరమైన దుస్తులను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆదివారం పంపిణీ చేశారు. పిల్లలకు కొత్త దుస్తులు అందజేయడంతో పాటు, వారితో మమేకమై వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్‌పై ఆరా తీశారు. వారి సమస్యలను శ్రద్ధగా విని, ఎప్పటికప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ సేవాభావమే జనసేన పార్టీ మూల సిద్ధాంతమని, సమాజంలో ప్రతి ఒక్కరూ తన స్థాయికి తగ్గట్టుగా అవసరమైనవారికి సహాయం చేయాలి. అనాధ పిల్లలు కూడా సమాజంలో గౌరవంగా బ్రతికే హక్కు కలిగి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ముందుకు రావాలని కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్న సూర్యచంద్ర చర్యలు నియోజకవర్గ ప్రజల్లో మంచి స్పందనను రాబట్టాయి. నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక సేవకుడిగా ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# కోటబొమ్మాలిలో తెలగ కుల ఆత్మీయ కలయిక



**కోటబొమ్మాలి, డిసెంబరు 28, మేజర్‌న్యూస్:** ఆదివారం కోటబొమ్మాలిలో తెలగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన (ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలగ సంఘం పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలగ కులస్తుల మధ్య ఐక్యత మరింత బలపడటమే కాకుండా, సమిష్టి అభివృద్ధికి మరియు కుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన దిశానిర్దేశం చేయవచ్చని తెలిపారు. వెనుకబడిన కులాన్ని ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని, రాజకీయంగా మరియు సామాజికంగా బలపడేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాల ద్వారా కుటుంబ సభ్యులంతా ఒకేచోట చేరి ఆప్యాయంగా కలుసుకుని, పరస్పరం మాట్లాడుకోవడం ద్వారా మంచి%-%చెడులను చర్చించుకునే అవకాశం లభిస్తుందని వక్తలు తెలిపారు. అలాగే, సంబంధిత సామాజిక వర్గంలోని వ్యక్తుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ తరహా ఆత్మీయ కలయికలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల ప్రముఖులు పల్లంట్ల వెంకట రామారావు, రొక్కం మధుబాబు, నాళ్ల ఆదినారాయణ, (చిన్ని) దాసరి మోహన్‌రావు, రొక్కం రమేష్, దాసరి లక్ష్మణరావు, లాలిసెట్టి గోవిందరావు, ఎర్నాగుల వాసుదేవరావు, మండపాక నర్సింగరావు, గొంటి నాగభూషణరావు, నాళ్ల ప్రకాశరావు, రొక్కం నీలకంఠేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిన్నారి యానిష్‌కు 'ముఖ్యమంత్రి సహాయనిధి' అండ..

**- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి కృతజ్ఞతలు**

**- రూ. 5.30 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్‌తో చిన్నారికి వినికిడి శక్తి - స్పీకర్ అయ్యన్న ను కలిసిన కుటుంబ సభ్యులు**



**నర్సీపట్నం, డిసెంబరు 28, మేజర్‌న్యూస్:** పుట్టుకతోనే మూగ, చెవుడు సమస్యలతో బాధపడుతున్న నిరుపేద బాలుడికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపరేషన్ జరిగి, ఆ చిన్నారికి కొత్త జీవితం లభించింది. గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడి గారి ని బాలుడి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సీపట్నం నియోజకవర్గం, చెట్టుపల్లి గ్రామానికి చెందిన ఎల్లేటి యానిష్ (6) అనే బాలుడు పుట్టుకతోనే మూగ, చెవుడు లోపంతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో ఆపరేషన్ చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న సమయంలో, స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 5,30,000 (ఐదు లక్షల ముప్పై వేలు) నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో యానిష్‌కు కాంక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. ఆపరేషన్ అనంతరం బాలుడు కోలుకోవడంతో, యానిష్ కుటుంబ సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసి పుష్పగుచ్చం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. "పేద ప్రజల ఆరోగ్య రక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. చిన్నారి యానిష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్ జరిగి, వినికిడి శక్తి రావడం ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. నిరుపేదలకు అత్యవసర వైద్య సేవల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా పనిచేస్తోంది. నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఎవరికైనా ప్రభుత్వం అండగా నిలుస్తుంది," అని భరోసా ఇచ్చారు. చిన్నారి యానిష్ ఆరోగ్యంగా ఎదగాలని స్పీకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చెట్టుపల్లి టీడీపీ నాయకులు రాజారావు, సూరిబాబు, సంతోష్, గోవింద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతలు శాఖ ఆకస్మిక దాడులు

### - 8 దుకాణాలపై కేసులు : ఇన్స్పెక్టర్ రామారావు



**రావికమతం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో తూనికలు కొలతలు శాఖ అధికారులలో వివిధ దుకాణాలు తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా తూనికలు కొలతల్లో వ్యత్యాసాలకు పాల్పడుతున్న ఎనిమిది దుకాణాలపై కేసులు నమోదు చేశారు. కూరగాయలు, పండ్లు, మాంసం దుకాణాలలో తూనికల్లో ఎక్కువగా మోసాలు చోటు చేసుకుంటున్నాయని ఫిర్యాదులు అందేయని అనకాపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వి. రామారావు తెలిపారు ఈ మేరకు జిల్లాలో వివిధ గ్రామాలు పట్టణాల్లో ఆకస్మిక దాడులు చేస్తున్నామని తెలిపారు. రావికమతంలో ఒక కిలో కు 330 గ్రాములు తక్కువ బరువుతో అమ్మకాలు జరుగుతున్న నాలుగు దుకాణాలు, తమ శాఖ నిర్ధారించిన ముద్రలు లేని తూనిక యంత్రాలు వాడుతున్న మరొక నాలుగు దుకాణాలపై కేసులు నమోదు చేశామన్నారు. వీరి నేర తీవ్రత ఆధారంగా పెనాల్టీ ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన దాడుల్లో ఈ ఏడాది 300 దుకాణాలపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. తూనికలు కొలతలు లో తేడాలు గుర్తించిన ఎడల 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు సంబంధిత షాపు వివరాలు తెలియజేయాలని చెప్పారు ఫిర్యాదు దారు వివరాలు గోప్యంగా ఉంచుతామని వివరించారు.

## తాటిపర్తి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక సమ్మేళన కార్యక్రమం



**విమాడుగుల, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** తాటిపర్తి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలల అపూర్వ ఆత్మీయ కలయిక సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాడుగుల మండలం తాటిపర్తి శివారు గరికిబంద బిల్లలపాలెం వెళ్ళు తోవలో గల టేకు తోటలో నిర్వహించిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో ముందుగా పూర్వపు విద్యార్థుల తీపి జ్ఞాపకాలను గుర్తు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు అక్కారావు, షేక్ మీరా, బంగారు నాయుడు, ఎస్వీఎల్ఎన్ గుప్తా, రాధాకృష్ణ, ప్రభాకర్, శేఖర్, అప్పటి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రమణ, పోస్ట్మాన్ కృష్ణారావు తదితరులు మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలను అందించారు. అనంతరం ఉపాధ్యాయులను సాలువా కప్పి సన్మానించిన శత్కరించి మెమోంట్ లను అందించారు. అనంతరం వనభోజనాలు చేశారు. ఈ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో 1993-2003 సంవత్సరానికి కి చెందిన 150మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగులపల్లి సొసైటీ కి జాతీయ అవార్డు




**మునగపాక, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలం లో నాగులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఆదివారం గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన సహకార ఉత్సవాల్లో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ వారు నుండి నాగులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రైతులకు రుణ పంపిణీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి సంవత్సరం లాభాలను పంపిణీ చేస్తూ మరియు రైతు వ్యవసాయ దినుసులు నిల్వచేసుకునే నిమిత్తం సుమారు500 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన గొడౌన్ నిర్మాణం చేసి మరియు రైతు ఉత్పత్తి కేంద్రం ఎంపిక కాబడి అవగాహన సదస్సు నిర్వహిస్తు అన్ని రంగాలలో సభ్య రైతులకుసహకార సేవలకు ఎంపిక కాబడి ఆదివారం ఉత్తమ ప్రతిభా అవార్డు తో పాటు 25 వేల రూపాయలు నగదు బహుమానంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చైర్మన్ జి వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల అడిషనల్ రిజిస్టర్ ఆనందబాబు ,, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు ఎన్ రఘురాం గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు ఎండి. శ్రీ ఆర్సి రామకృష్ణారావు మరియు ఎన్సీబీసీ రీజనల్ మేనేజర్ గోస్వా చేతుల మీదగా సంఘ చైర్మన్ ఎల్లపు వెంకట భాస్కరరావు అవార్డు అందుకుంటూ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆశీస్సులతో సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ,రైతులకు సకాలంలోరుణాలు కట్టడం వలన ఈ అవార్డు వచ్చిందని అన్నారు,సంఘ సీఈవో మల్ల సోమచంద్ర నాయుడు, సంఘ పర్సనల్ మంత్రం జగదీష్ సదర బహుమానాలు పొందారు.

## మిత్రులు ముగ్గురు కలయికతో వడ్డాది కూటమి పార్టీ లో జోష్...




**బుచ్చయ్యపేట, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ వడ్డాది లో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఏ శిబిరంలో ఉంటారో అర్థం కాక గ్రామ ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. స్టేట్ హౌసింగ్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు స్వగ్రామం కావడంతో ఇక్కడ రాజకీయం ఆసక్తికరంగా మారింది. వడ్డాది మేజర్ పంచాయతీలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు గత కొంతకాలంగా రెండు వర్గాలుగా విడిపోయారు. అధికారం వచ్చినప్పటి నుండి బత్తుల తాతయ్య బాబు, ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు వర్గీయులు విడిపోయి ఎవరికి వారే రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొంత మంది బంధుత్వాల ను కూడా దూరం పెట్టి వ్యతిరేక శిబిరాల లో కొనసాగుతున్నారు. తాజాగా మరోసారి తాతయ్య బాబుకి టిడిపి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో పాటు ఆయన వర్గీయుడు, వారి మేనల్లుడు దొండా నరేష్ కే స్థానిక పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పదవి లభించడంతో బత్తుల వర్గీయుల్లో జోష్ పెరిగింది. రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరకపోవడంతోనే 4 నెలలుగా పి.ఎ.సి.ఎస్ కు నామినేటెడ్ బోర్డు ప్రకటించలేదు. చివరకు బత్తుల వర్గీయుడకే పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ పదవి దక్కింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు స్తబ్దుగా ఉన్న కొంతమంది నేతలు తాతయ్య బాబును కలిసి అభినందనలు తెలిపి ఆయన శిబిరంలో చేరిపోతున్నారు. చాలా కాలం నుండి రాజకీయాలకు దూరంగా ఉన్న రిటైర్డ్ విఆర్ఓ, మాజీ ఎంపీపీ దాడి చిన గోవింద శనివారం తాతయ్య బాబుని కలిసి అభినందించారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరరావు, కస్పా కాలువ చైర్మన్ దాడి పెద గోవింద కూడా తాతయ్య బాబుని కలిశారు. వీరిరువురూ కూడా గత కొంత కాలంగా తాతయ్య బాబుకి వ్యతిరేక శిబిరాలలోనే కొనసాగారు.మళ్లీ ముగ్గురు ఒకే శిబిరంలో చేరడంతో భవిష్యత్ రాజకీయాలుపై ప్రజల్లో మరింత ఆశక్తి పెరిగింది.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని ములకలాపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో షేక్ ఈశ్వరమ్మ ఇంటిలోని సర్టిఫికెట్లు, నగదు, బంగారం దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక కూటమి నాయకులు కూడా ఎమ్మెల్యేతో కలిసి కుటుంబానికి అండగా నిలిచారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, డిడి నాయుడు, మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నవీన్‌కు చేయూత



**అచ్చుతాపురం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: కరెంట్ పని చేసుకుంటూ విద్యుత్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇందిరమ్మ కాలనీకి చెందిన నవీన్కు హెల్పింగ్ హ్యాండ్ అండగా నిలిచారు. ఆదివారం సంస్థ సభ్యులు తమ వంతు సహాయంగా రూ.102000లు సేకరించిన విరాళాన్ని తన కుటుంబానికి అందజేసి బాసటగా నిలిచారు. నవీన్ ఆసుపత్రి చికిత్సలకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించి నవీన్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదన్న సదుద్దేశంతో హెల్పింగ్ హ్యాండ్స్ విరాళాన్ని అందజేసి కుటుంబానికి బరోసా కల్పించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్న ప్రతి సారి తమ వంతు విరాళం రూపంలో సహాయం అందజేస్తున్న ప్రతి ఒక్కరికీ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షులు రెడ్డి చిరంజీవి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్స్ నాయుడు, రెడ్డి చిరంజీవి, రాజాన అశోక్, డాక్టర్ సుదీర్, డాక్టర్ వెంకట్, సురేష్, గొర్లి వెంకటేష్, కొల్లి నాయుడు, పిడి శివాజీ, ధర్మిరెడ్డి శ్రీనివాస్, లాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్ లో ఉంచడం సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

**మునగపాక, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో ఉంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర కు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నరసింగరావు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, అరబుపాలెం ఉప సర్పంచ్ దొడ్డి కృష్ణ ( బుజ్జి), ఆడారి యోగి నాగేశ్వరరావు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# కిక్కిరిసిన పర్యాటకం

## - చాపరాయి జలవిహారిలో సందడి చేస్తున్న పర్యటకులు



**దుంబ్రిగుడ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండలంలోని పర్యాటక కేంద్రాలు ఆదివారం కిక్కిరిసిపోయాయి పర్యాటక కేంద్రం చాపరాయి, అంజోడ సిల్క్ ఫాం పీసరిలో సందర్శకులతో కిటకిటలాడాయి. పర్యాటకుల తాకిడితో చాపరాయి జలవిహారిలో ట్రాఫిక్ ఏర్పడింది. ఎస్సై సురేష్ నేతృత్వాన పోలీసు యంత్రాంగం ట్రాఫిక్ నియంత్రించారు. జలవిహారిలో సరదా స్నానాలు, గిరిజన సంప్రదాయ నృత్యాలతో పర్యాటకులు ఆనందంగా గడిపారు.

## పట్టణాలకు దీటుగా, గ్రామాలను అభివృద్ధి చేస్తాం

### - ప్రతీ గ్రామం "సుందరగ్రామమే" కూటమి ధ్యేయం

### - కేంద్ర మంత్రి కింజరాపు.రామ్మోహన్ నాయుడు

### - పలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న గొండు శంకర్




**శ్రీకాకుళం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** పట్టణాలకు దీటుగా, ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, చేసి చూపిస్తున్నామని, ప్రతీ గ్రామం "సుందరగ్రామమే" కూటమి ధ్యేయమని, కేంద్ర పౌరవిమానయాన శాఖా మాత్యులు కింజరాపు.రామ్మోహన్ నాయుడు అన్నారు. నియోజకవర్గ గార మండలం బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ 15 ఫైనాన్స్ కమీసన్ నుండి? 50 లక్షల విలువగల ?వైద్యశాలను, శ్రీకూర్మం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేపిహెచ్బికి నుండి? 260 లక్షల విలువగల ?బాలికల హాస్టల్, శ్రీకాకుళం స్థానిక ఎల్బిఎస్ కాలనీ పద్మావతి నగర్ లో, హెచ్ఎంపియే, మున్సిపల్ కార్పొరేషన్ నుండి? సుమారు 19 లక్షల ?సిసి రోడ్డు, ఎంపిడివో కార్యాలయ సుమారు 34 లక్షల సిసి రోడ్ లను, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ తో కలసి ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా.లోకేష్ బాబు సహకారాలతో రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా, రాష్ట్ర మంత్రి కింజరాపు.అచ్చన్నాయుడు చొరవతో, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు .శంకర్, శ్రీకాకుళాన్ని ఎన్నడూ లేని రీతిలో అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు గొండు .శంకర్ ప్రజాసేవకునిగా, నిరంతరం శ్రమిస్తూ నగర ప్రజలకే పరిమితం కాకుండా, జిల్లా వ్యాప్తంగా కుటుంబ సభ్యునిగా మారిపోయారని, ఆయన చేస్తున్న సేవలు, అభివృద్ధితోనే ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. అనంతరం శాసనసభ్యులు గొండు .శంకర్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తుందంటే ముఖ్య కారకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు, మంత్రి అచ్చన్నాయుడు, కేంద్ర మంత్రి, శ్రీకాకుళం ముద్దు బిడ్డ కింజరాపు.రామ్మోహన్ నాయుడుల సహకారాలని, కార్యకర్తలకు, బడుగు, బలహీన వర్గాలని తేడా లేకుండా, ప్రతీ ఒక్కరినీ కలుపుకుంటూ, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పార్టీ టీడీపీ అని, అందరినీ సమన్వయము చేసుకుంటూ, అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రతీ సమస్యకు సత్వర పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా వైద్యాశాఖాధికారి అనిత, మండల, నగర టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, మండల, నగర పరిధి ప్రజలు, మహిళా నాయకులు, వైద్య, సచివాలయ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత భావాన్ని చాటుకున్న బికే నాయుడు

**దుంబ్రిగుడ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** అరకు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొమ్ములు నాయుడు ఉదారత భావాన్ని చాటుకున్నారు. మండలంలోని గుంట గన్నెల పంచాయితీ లక్క గ్రామానికి చెందిన కిల్లో భగవాన్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. పేద కుటుంబం కావడంతో పెద్దకర్మకు ఇబ్బందులు ఎదురయ్యాయి. చలించిన ఆయన బాధిత గిరిజనుడి స్వగ్రామానికి చేరుకొని పెద్దకర్మకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, నగదును అందజేశారు. ఆయన ఉదారత భావంపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ విశ్వనాథం, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు అర్జున్, పెస కమిటీ సభ్యులు గాసి, గోపి తదితరులు పాల్గొన్నారు.



## విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వ మితి మీరిన జోక్యం అప్రజాస్వామికం

### - విద్యా రంగాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి - ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ డిమాండ్




**శ్రీకాకుళం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా పీపుల్ పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ (ఏఐపీఎస్ఎన్) చెన్నైలోని మద్రాస్ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్ కళాశాలలో నేషనల్ ఎడ్యుకేషన్ అసెంబ్లీని డిసెంబర్ 27, 28 తేదీలలో నిర్వహించబడింది. ఈ సమావేశాల ప్రారంభ సదస్సులో ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ ప్రధాన కార్యదర్శి ఆషా మిశ్రా,హిందూ గ్రూప్ డైరెక్టర్ ఎన్ రామ్, ప్రొఫెసర్ అనిత రామ్ పాల్, ఆంధ్రప్రదేశ్ పూర్వ ఎమ్మెల్సీ వి బాలసుబ్రమణ్యం పాల్గొని ప్రసంగిస్తూ విద్య సామాజిక చైతన్యానికి సమాజాభివృద్ధికి ప్రశ్నించే తత్వాన్ని పెంచేందుకు దోహదపడుతుందని విద్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.విద్య ప్రైవేటీకరణ విధానాలను ప్రభుత్వాలు విడనాడాలని కోరారు.విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వ మితిమీరిన జోక్యం అప్రజాస్వామికం అని తెలిపారు.నిధుల కేటాయింపు లో వివక్ష చూపరాదన్నారు.కేరళ రాష్ట్రము విద్యా రంగంలో అద్భుతమైన ఫలితాలు చూపించడం అన్ని రాష్ట్రాలకు ఆదర్శం అని కొనియాడారు.నూతన విద్యా విధానం 2020 దేశ వ్యాప్తంగా అమలు, వివిధ రాష్ట్రాలలో దాని పర్యవసానాలు ఉన్నత విద్యా రంగం మరియు స్కూల్ విద్యా రంగంలో ఏ విధంగా ఉన్నాయనే విషయమై అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో సుదీర్ఘ చర్చ జరిగింది.ప్రభుత్వ విద్యా రంగ రక్షణ కోసం ఏ విధమైన చర్యలు చేపట్టాలనే అంశం పై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.విద్యా రంగం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేందుకు ప్రజానీకాన్ని చైతన్య పరిచి ప్రభుత్వాలపై వత్తిడి తీసుకురావాలని నిర్ణయించడం జరిగింది.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కే శ్రీనివాస్, వైయస్ నాగేశ్వరరావు, గొంటి గిరిధర్, రాజగోపాల్, విద్యా విభాగం నాయకులు బిర్లా నాయుడు, సి చంద్రశేఖర్,ఎన్ టి వెంకటేష్, రవి శంకర్, ఎం గురు శ్వేతా పి శాంతి టీ మౌనిక ఏ అక్షర దీప్తి పి సుభాషిని ఉన్నత విద్య పాఠశాల విద్యా యూనివర్సిటీ విద్య అంశాలపై చర్చించారు.స్కూల్ ఎడ్యుకేషన్ ఏపి రాష్ట్ర రిపోర్టును జెవివి ఎడ్యుకేషన్ రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్, హైయర్ ఎడ్యుకేషన్ రిపోర్టును డిగ్రీ కళాశాల అధ్యాపక సంఘ నాయకులు రాజగోపాల్, యూనివర్సిటీ అంశంపై రిపోర్టును ఎన్ టి వెంకటేష్, అర్బన్ విద్యా విధానంపై రిపోర్టును బిర్లా నాయుడు ప్రవేశపెట్టారు.ఈ జాతీయ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల కు చెందిన ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రోత్సాహానికే వైఎంసిఏ

### - సెక్రటరీ గొద్దు చిట్టిబాబు..



**నరసన్నపేట, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వై ఎం సి ఏ, "ఎ. బి" జట్ల మధ్య ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. 2025 సంవత్సరం ముగింపు సందర్భంగా ఈ పోటీలు నిర్వహించినట్లు వై.ఎం.సి.ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు తెలియజేశారు. క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు వైఎంసిఏ ఆధ్వర్యంలో మెమొంటోలు అందజేశారు. 2025 సంవత్సరంలో వివిధ క్రీడల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు అందరికీ బహుమతులను అందజేశారు. రాబోయే 2026వ సంవత్సరం క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలని గొద్దు చిట్టిబాబు ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రార్థించేందుకు వై ఎం సి ఏ కృషి చేస్తుందని, ప్రతిభ కలిగిన గ్రామీణ క్రీడాకారులకు అవసరమైన సహాయం అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. క్రీడలను ప్రోత్సహించేందుకు కూటమి తన సహకారాన్ని అందించడం అభినందించదగ్గ విషయమని, రాబోయే కొద్ది రోజుల్లో ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తుందని, నరసన్నపేట డిగ్రీ కళాశాల ప్రాంతంలో రన్నింగ్ ట్రాక్ పనులు కూడా పూర్తి అవుతాయని 2026వ సంవత్సరం క్రీడాకారులకు మరింత ప్రోత్సాహానందిస్తుందని ఆయన అన్నారు. వైసీ ఏ కోచ్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల వివక్షత చూపడం తగదు



**పలాస, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** దివ్యంగుల పట్ల వివక్షత చూపడం తగదని జిల్లా వికలాంగుల అధ్యక్షుడు ఆవుల వేణుగోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.కాశీబుగ్గ లో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆదివారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2016 దివ్యాంగుల హక్కుల చట్టం సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండ్లికాని దివ్యాంగులకు రైస్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లస్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలని, ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. పంచాయితీల నుండి కార్పోరేషన్ వరకు అన్నీ రంగాల్లో ప్రతీ దివ్యాంగునికి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరారు. బడ్జెట్ లో ఐదు శాతం కేటాయించి దివ్యాంగులకు సబ్ ప్లాను ఏర్పాటు చేయాలన్నారు.చదువుతున్న దివ్యాంగులకు స్టడీ మెటీరియల్స్ తో పాటు అన్ని వసతులు,సౌకర్యాలు, కేటగిరిలు కలిగిన వారికి స్కూలులో అవకాశం కల్పించాలన్నారు.పల్లె వెలుగు నుండి గరుడ బస్సులు వరకు దివ్యాంగులకు బస్సు పాస్ లు ఇవ్వాలని కోరారు.సమావేశంలో సంపదరావు లక్ష్మి, సంతబొమ్మలి మండల అధ్యక్షుడు బడగం ఎర్రంనాయుడు సంతబొమ్మలి మండల ప్రధాన కార్యదర్శి రమణయ్య, టెక్కలి మండల అధ్యక్షుడు కొవ్వల చంద్రశేఖర రావు,పలాస కాశీబుగ్గ మండల అధ్యక్షుడు,రూరల్ అధ్యక్షుడు పీతాంబరం,జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# 5జి వెర్షన్ మొబైల్ ఫోన్లు లలో సాంకేతిక లోపం ఉంటే తెలియజేయాలి

**– ఐసిడిఎస్ సిడిపిఓ మంగతాయారు**



**రావికమతం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** రావికమతం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన 5జి వెర్షన్ మొబైల్ ఫోన్లో సాంకేతిక లోపం ఉంటే తెలియజేయలని సిడిపిఓవి మంగతాయారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో రోలుగుంట రావికమతం బుచ్చయ్యపేట చోడవరం మండలాల్లో ఉన్న 294 అంగనవాడి కేంద్రాల టీచర్లకు ఇటీవల ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు కొత్త మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే.. వీటి పనితీరు పై ఇంతవరకు తనకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. అయినప్పటికీ ఏమైనా సాంకేతిక లోపాలు ఉన్నయెడల తెలియజేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదివారం తనకు ఆదేశాలు జారీ అయ్యాయని చెప్పారు. ఈ మేరకు ఎటువంటి సాంకేతిక లోపాలు ఎదురైన పక్షంలో సోమవారం సాయంత్రానికి అంగన్వాడి టీచర్లు ప్రాజెక్టు కార్యాలయానికి రిపోర్టు చేయాలని తెలిపారు.

# అనకాపల్లి విఆర్ఒల డివిజన్ కార్యదర్శిగా నాగేశ్వరరావు ఎన్నిక




**దేవరాపల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా విఆర్వోల అసోసియేషన్ ఎలక్షన్ ఆదివారం రాష్ట్ర విఆర్వోల సంఘం ఆదేశాల మేరకు అనకాపల్లిలో జరిగింది. ఈ ఎన్నికలో దేవరాపల్లి విఆర్ఓ బి. నాగేశ్వరరావు (రాజు), డివిజన్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. అలాగే కాశీపురం వీఆర్వో డి.కాసప్ప జిల్లా జాయింట్ సెక్రెటరీగా నియమితులయ్యారని వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల శంకరరావు తెలిపారు. ఈ నూతన కార్యవర్గంలో ఎన్నికైన వారిని మండల వీఆర్వోలంతా అభినందనలు తెలిపారు.

# ఫలించిన వైసిపి ఉద్యమ పోరాటం

**మునగపాక, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలని గత నెల 28వ తేదీ నుండి వైసిపి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, కలెక్టర్లకు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ద్వారా డిఆర్సి సమావేశంలో మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోని కొనసాగించాలని ప్రతిపాదించి, ఏకగ్రీవంగా తీర్మానం చేయించి, ప్రజా పోరాటం ద్వారా, వైసిపి ఉద్యమ పోరాటంగా ఫలితం సాధించామని అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ తెలిపారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన మునగపాక గతంలో నల్ల బెల్లం పై ఆంక్షలు, కరెంటు కోతలపై, పలు ఉద్యమాలు చేపట్టి రైతులు ప్రజల రైతాంగం పైనే జీవనం సాగిస్తూ ఎక్కడో ఉన్న నక్కపల్లి అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ బాధ మనకు తప్పిందని ప్రసాద్ అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బీసెట్టి గంగ అప్పలనాయుడు, సుందరపు తాతాజీ, ఆడారి త్రిమూర్తులు, కర్రి పెద్దబ్బాయి, కాండ్రేగుల నూకరాజు, పెతకం శెట్టి రామ జోగినాయుడు, ఎంపిటిసిలు మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు, బొడ్డేడ బుజ్జి, మల్ల కాశి సురేష్, కాండ్రేగుల కిరణ్, ఆడారి కాశి బాబు, మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు చీర రమణమ్మ, మల్ల కనుమ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ చలానాలపై అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి ఎస్డీపీఓ ఎం. శ్రావణి ఉత్తర్వులు మేరకు అనకాపల్లి ట్రాఫిక్ సిఐ ఎం.వెంకట నారాయణ, ఎస్ఐ శేఖరం, సిబ్బందితో కలిసి అనకాపల్లి మోటార్ సైకిల్ మెకానిక్ అసోసియేషన్ ఆదివారం నిర్వహించిన హెల్మెట్ ర్యాలీలో పాల్గొని ట్రాఫిక్ చలానాలపై అవగాహన చేపట్టారు. ఇందులో భాగంగా అనకాపల్లి టౌన్ నెహ్రూచౌక్ నుంచి కోత్తురు జంక్షన్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన ఏఎన్పీఆర్ ( ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజ్డ్) కెమెరా ద్వారా హెల్మెట్ ధరించకుండా, త్రిబుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైనింగ్, ఓవర్ లోడ్ ఆటో నడుపుచున్నా వాహనదారులు ఏఎన్పీఆర్ కెమెరాలు ద్వారా ఆటోమేటిక్గా ఫైన్ లు పడుతున్నాయన్నారని తెలియజేశారు. ఇదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వాటిని అతిక్రమించి రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తగలు తీసుకొని వాహనాలు నడపవలసిందిగా తెలియజేశారు.

# 1994-95 టెన్త్ పూర్వపు విద్యార్థులు ఘనంగా ఆత్మీయ కలయక



**మునగపాక, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక హైస్కూల్లో చదివిన1994-1995 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక, ఆరభుపాలెం ముసలి తల్లి గుడి ప్రాంగణంలో120 మంది విద్యార్థులు పాల్గొన్నారు, గతంలో పూర్వ విద్యార్థులు పేద కుటుంబానికి చెందిన నాగులపల్లి గ్రామానికి చెందిన జువ్వల రామకృష్ణ, మునగపాకగ్రామానికి చెందిన ఆడారి తాత నాయుడు,తీమ్మరాజుపేట గ్రామానికి సొన్యానా నాగేశ్వరరావు, చనిపోతే వారి కుటుంబ సభ్యులు కు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు చొప్పున, ఫిక్స్ డిపాజిట్ బాండ్లు అందజేశారని అన్నారు, పెంటకోట విజయ్, సూరిశెట్టి జోగారావు, ఎల్లపు సత్యనారాయణ( హైదరాబాద్),పెంటకోట పట్టాభి,కర్రి భాస్కరరావు,మల్ల పరదేశి నాయుడు, పెంటకోట గోపీనాథ్,దొడ్డి రమణ, సూరిశెట్టి సోమేశ్వరరావు, కే ఎన్ వి ఎస్ గుప్తా,మన్నె జయప్రకాష్,ఎల్లపు నాగేష్,దొడ్డి కృష్ణ,వేగి కొనుమ నాయుడు, కొయిలాడ శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్షన్ వేశారు.. క్యారియర్లు వదిలేశారు

**- దేవరాపల్లిలో వైద్య సిబ్బందిని నిర్లక్ష్యం**



**దేవరాపల్లి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్:** దేవరాపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఎంత నిర్లక్ష్యంగా వైద్య సేవలు అందిస్తున్నారో పై చిత్రాన్ని చూస్తే అర్థమవుతుంది. ఈనెల 21న ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా డిసెంబర్, జనవరి నెలలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఎంత శ్రద్ధగా వ్యాక్సిన్ క్యారియర్లను భద్రపరుస్తారో.. అంతే శ్రద్ధగా కార్యక్రమం అనంతరం భద్రపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు విరుద్ధంగా దేవరాపల్లి వైద్య సిబ్బంది వ్యవహరించిన నిర్లక్ష్య వైఖరికి ఇదే నిదర్శనం. దేవరపల్లిలోని రామాలయం సమీపంలో ఉన్న పాత సబ్ సెంటర్ వద్ద ఆరు బయటనే రెండు వ్యాక్షన్ క్యారీలను వదిలేశారు. వ్యాక్సిన్ కార్యక్రమం జరిగి వారం రోజులు గడుస్తున్న వీటి దిక్కు చూసేవారే లేరని ఆరోగ్య సిబ్బందిపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం జిల్లా అధ్యక్షులుగా శశిధర్



**అచ్చుతాపురం, డీసంబర్ 28, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: అనకాపల్లి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పదవీ కాల పరిమితి ముగిసినందున యధావిధిగా కొత్త కమిటీ ఏర్పాటు చేసుకోవలసి ఉన్నందున ప్రస్తుత జిల్లా అధ్యక్షులు డిసెంబర్ 16న రాష్ట్ర కమిటీ వారిని ఎలక్షన్ నిర్వహించమని కోరియున్నారు.వారి కోరిక మేరకు రాష్ట్ర కమిటీ వారు డిసెంబర్ 28 ఆదివారం అనకాపల్లి జిల్లాలో జిల్లా మరియు డివిజన్ స్థాయి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేసి ఉన్నారు. సదరు నోటిఫికేషన్ పురస్కరించుకొని ఈనెల 27న అనకాపల్లి జిల్లా మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాలు నందు నామినేషన్ ప్రక్రియ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది.నామినేషన్ ప్రక్రియలో ఒక పోస్ట్ కు ఒకటి నామినేసన్ పత్రం రావడం వలన మరుసటి ఈరోజు అనగా 28న ఎన్నికల నియమావళి ప్రకారం రాష్ట్ర కమిటీచే నియమించబడిన జిల్లా ఎన్నికల అధికారి డి.రాజేష్ కుమార్ నామినేసన్ పత్రం దరఖాస్తు చేసినవారందరినీ ఏకగ్రీవంగా గెలిపొందినట్లు ప్రకటించడం జరిగింది.రాష్ట్ర ఎన్నికలు అధికారులు డి రాజేష్ కుమార్, బి రాంజీలు ఎన్నికల ఫలితాలను విడుదల చేసి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శంకర్ మరియు అసోసియేట్ అధ్యక్షులు మరియు బి శ్రీనివాసరావు మరియు పలివెల వెంకట్రావు జిల్లా నలుమూల నుండి గ్రామ రెవెన్యూ అధికారులు హాజరై నూతన కమిటీలో జిల్లా అధ్యక్షులుగా అమిరపు శశిధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెళ్ల శివశంకర్,జిల్లా అస్సోసియేట్ అధ్యక్షులుగా దేవాడా చిన్నం నాయుడు కోశాధికారిగా ఆశ ఎన్నిక అయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంధాలయంలో సందడిగా చదవడం మాకిష్టం కార్యక్రమం




**నర్సీపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** సందడిగా కోనసాగుతున్న "చదవడం మాకిష్టం"కార్యక్రమం. ఆదివారం నర్సీపట్నం,శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయధికారిణి దమయంతి "చదవడం మాకిష్టం" కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి వీళ్ళున్న ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, కాలం వృధా చేయకుండా గ్రంథాలయానికి వచ్చి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని అన్నారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ఏరోబిక్స్ అంటే ఏమిటో వాళ్లకి చేసి చూపించారు. విద్యార్థుల చేత చేయించారు. కృషి, పట్టుదల ఉంటే ఏవైనా సాధించవచ్చునని కథ రూపంలో విద్యార్థులకు వివరించారు.క్రిస్టమస్ సందర్భంగాతేది. 24-12-2025 న పాఠశాలలు ఉన్నందున ఆ దినాన్న విద్యార్థులు అందుబాటులో లేనందున ఈదినం కేక్ కటింగ్ చేసి కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులందరికీ కేక్స్ పంచడం జరిగింది. చివర్లో బోర్డు మీద కొన్ని ఆంగ్ల అక్షరములు రాసి వాటితో పదాలు రాయించడం జరిగింది. విద్యార్థులు అందరూ చురుకుగా పాల్గొని చాలా పదాలు రాశారు. విద్యార్థులను తీసుకొని వెళ్లడానికి వచ్చిన తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తపరిచారు.

సూర్య



## విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అకస్మాత్తుగా పరిశీలన



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అకస్మాత్తుగా పరిశీలన చేసారు. పరిశీలనలో ఏ డి ఆర్ ఏం (ఆపరేషన్స్) కె. రామరావు. ఉన్నతాధికారులు వున్నారు. పరిశీలనలో భాగంగ స్టేషన్‌లో స్వఛతే, ప్రయాణికుల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తనిఖీ చేసారు.బుకింగ్ కార్యాలయం, ఫూట్ ఓవర్ బ్రిడ్జి, కేటరింగ్ స్టాల్స్‌ను పరిశీలించారు. సీసీటీవీ మానిటరింగ్, ప్లాట్‌ఫారమ్‌లలో భద్రతా ఏర్పాట్లను చూసారు. నిరయాలు విశాఖపట్నం–కిరండుల్ రూట్‌లో ప్రయాణికుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని, ఈ నెల 29 నుండి వచ్చే ఏడాది జనవరి 20 వరకు ట్రెయిన్ నంబర్ 58501 విశాఖపట్నం–కిరండుల్ ప్యాసింజర్‌కు ఒక జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌ను జోడించాలని నిరయించారు. ఈ నెల 30 నుండి జనవరి 21 వరకు ట్రెయిన్ నంబర్ 58502 కిరండుల్–విశాఖపట్నం ప్యాసింజర్‌కు కూడా ఒక జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌ను జోడించాలని నిరయించారు. ఈ నెల 29 (సోమవారం)న అదనపు ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి ఒక ప్రత్యేక రైల్ సర్వీసును నడపాలని నిర?యించారు.

## భోగాపురం విమానాశ్రయం లో జిల్లా యువతకి ఉపాధి కల్పించండి.!!

**– జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందచేసిన భీశెట్టి!**



**విజయనగరం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే సంవత్సరం ప్రారంభంనుండి విమానాశ్రయం కి భూములు ఇచ్చిన వారి కుటుంబసభ్యులకి, జిల్లాలోని యువతకు విమానాశ్రయం లో తగిన ఉపాధి కల్పించాలని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ని కోరారు శనివారం కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వలన ప్రత్యక్ష, పరోక్షంగా దాదాపు 30 వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని ముఖ్యంగా డ్రైవర్ లు ,హౌస్ కీపింగ్,గార్డెన్డ్ క్లినర్లు,పెయింటర్స్,ప్లంబర్స్, మెయింటైన్ అటెండెర్స్,లాంటి ఉపాధి అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు పని పట్ల ఆసక్తి ఉన్నవారికి స్కిల్ డెవలప్ శిక్షణ ఇచ్చి తయారు చేయాలని భీశెట్టి కోరారు,ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిర?యం తీసుకుంటే మంచి ఫలితాలు వచ్చి ఉండే వని, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లోని వారికి కూడా అవకాశం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యేలకి,మంత్రులకి ఇప్పటికే జిల్లా పౌర వేదిక నుండి లేఖలు రాశామని ఆయన అన్నారు, వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని భీశెట్టి తెలిపారు.

# పర్యాటక భూమికి పర్యాటక వినియోగమే సముచితం

**– రుషికొండ భవనం వినియోగంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు**



**విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** రుషికొండలోని ప్యాలస్ వినియోగంపై కొనసాగుతున్న చర్చల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆస్తి మొదటి నుంచే పర్యాటక శాఖకు చెందినదేనని, నిర్మాణం చేపట్టిన సమయంలోనే ఇది పర్యాటక శాఖ భూమిపై నిర్మించబడిందని స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాంటి భవనాన్ని పర్యాటక ప్రాజెక్ట్‌గా వినియోగంలో ఉంచడమే సముచితమని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇంత భారీ నిర్మాణానికి నిర్వహణ ఖర్చులు అత్యంత అధికంగా ఉంటాయని, ఆదాయం రాకపోతే దీని సంరక్షణ ప్రభుత్వానికి భారంగా మారే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయంగా ఉంచితే గణనీయమైన ఆదాయం వచ్చే అవకాశాలు లేవన్నది వాస్తవమని తెలిపారు. అందుకే హోటల్ లేదా రిసార్ట్ తరహా పర్యాటక ప్రాజెక్ట్‌కు లీజుకు ఇవ్వడం ప్రభుత్వానికి లాభదాయకంగా ఉంటుందని అన్నారు. రుషికొండ వంటి ప్రాంతాలు సంవత్సరం పొడవునా పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగినవని, గతంలో కూడా ఇది ఒక పర్యాటక ప్రాజెక్ట్‌గా ఉన్న వాస్తవాన్ని విస్మరించరాదని పేర్కొన్నారు. చట్టపరంగా ఈ భూమి పర్యాటక శాఖదేనని, అందువల్ల పర్యాటకాభివ ృద్ధికి అనుబంధంగా దీనిని వినియోగించడమే సమంజసమని అన్నారు. ఇలాంటి ప్రదేశాన్ని ప్రభుత్వ కార్యాలయంగా మార్చడం పర్యాటక ద ృష్ట్యా సరైన నిర?యం కాదని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రభుత్వం దాదాపు రూ.1,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టిన నేపథ్యంలో, ఇంత పెద్ద స్థాయి మౌలిక సదుపాయాలను వినియోగం లేకుండా వదిలేయడం తగదని అన్నారు. తన అనుభవం ప్రకారం అనేక ప్రభుత్వ భవనాలు కాలక్రమంలో సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుతున్నాయని, దాంతో భవిష్యత్తులో మరింత అధిక ఖర్చులు తప్పవని హెచ్చరించారు. ఈ పరిస్థితిని నివారించాలంటే వ ృత్తిపరంగా నిర్వహించగల ప్రైవేట్ సంస్థను భాగస్వామిగా చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. అలా చేస్తే భవనం సక్రమంగా సంరక్షించబడుతుందని, ప్రభుత్వానికి కూడా స్థిర ఆదాయం లభిస్తుందని అన్నారు. ఇది భూమి స్వభావానికి, పర్యాటక శాఖ ఉద్దేశ్యాలకు పూర్తిగా అనుగుణంగా ఉంటుందని స్పష్టం చేశారు. వ్యక్తిగత అభిప్రాయాలు వేరు – విధాన నిర?యం వేరు ఈ అంశంపై ఎమ్మెల్యే విష?కుమార్ రాజు వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఆయన వ్యక్తిగతం అని అన్నారు. తన అభిప్రాయం మాత్రం ఉపసంఘం చేసిన సిఫారసులకు అనుగుణంగానే ఉందని స్పష్టం చేశారు. దీన్ని హోటల్ ప్రాజెక్ట్‌కు కేటాయించడమే ప్రభుత్వానికి దీరకాలికంగా సాధ్యమైన, ఆచరణీయమైన మార్గమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు నిలదొక్కుకోవాలంటే ఆదాయం అనివార్యమని, ఈ అంశంపై తుది నిర?యం క్యాబినెట్ ఉపసంఘానికి అప్పగించబడిందని, ఉపసంఘం తన నివేదికను సమర్పించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతే తుది నిరయం తీసుకుంటారని తెలిపారు. అందువల్ల ఉపసంఘం తన ప్రక్రియను పూర్తిచేసి ఒక నిర?యానికి రావడానికి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కిక్ బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన జివివిఎస్ కమలాకర్



**విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవం మరియు వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సందరరేగా ఈరోజు విశాఖ మున్సిపల్ స్టేడియంలో 11వ గ్రేటర్ విశాఖ జిల్లా కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ గవర్నమెంట్ ను ఏపీ ఎస్సిసి చైర్మన్ జి వి ఎస్ కమలాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు కార్యక్రమం కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు క్రీడలకు మంచి ప్రస్తా ఉండేదని ఈరోజు పరిపాలిస్తున్న ప్రభుత్వాలు క్రీడలను పట్టించుకోకుండా దయనీ పరిస్థితిలో తీసుకొచ్చారని మళ్ళీ రాష్ట్ర క్రీడలు అభివ ృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని అప్పుడే మళ్లీ క్రీడాకారులకు, క్రీడలకు పూర్వం వస్తుందని అలాగే విశాఖ జిల్లాలో ఎటువంటి క్రీడలు జరిగిన తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అభివ ృద్ధికి తనవంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు టోర్నమెంట్లో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఇందులో 30 కేటగిరీలో పోటీలు జరుగుతాయని గవర్నమెంట్ ఆర్గనైజర్ జి కనకరాజు తెలిపారు కార్యక్రమంలో జి నూకరాజు, పి దుర్గ, ప్రవీణ్ కుమార్, సతీష్, సిహెచ్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణ తో ఉంటే నగరంలో..లేదంటే జైలు లో

**– రౌడీషీటర్ లకు సీఐ సతీష్ కౌన్సెలింగ్ – సత్ప్రవర్తన తో నడుచుకోవాలి – హద్దు దాటితే అరదండలు తప్పవు**

**– రౌడీషీటర్ల కు కౌన్సెలింగ్ ఇచ్చిన పెందుర్తి పోలీసులు**



**పెందుర్తి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై లక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం రౌడీ షీటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించారు. మంచి పౌరులుగా మారాలని, సామాజిక శాంతి భద్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని రౌడీ షీటర్ల కు సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచుతున్నామనే విషయాన్ని స్పష్టం చేశారు. అలాగే,ప్రతీ ఒక్కరూ సమాజంలో ఆదర్శప్రాయమైన ప్రవర్తనతో ఉండి, కుటుంబ అభివ ృద్ధికి, సమాజానికి మేలు జరిగే దిశగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. తప్పుదొరుకులు అనుసరించి, తమ జీవితం పాడు చేసుకోవడం కంటే, సత్పథంలో నడిచి, స్వయం అభివ ృద్ధి సాధించుకోవడమే గొప్పదని సూచించారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకే నిలబడుతుందని, మార్పు చూపించడానికి ముందడుగు వేసిన వారికి ప్రోత్సాహం ఉంటుందని, కానీ అనుచితంగా ప్రవర్తించిన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.ఎవరైనా హద్దు మీరితే మళ్ళీ అరదండలు తప్పవని హెచ్చరించారు.

# బంద్ జయప్రదం చేయాలంటూ ప్రచారం

## – కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం




నక్కపల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:మండలం లో సీపీఎం జిల్లా నేత అప్పలరాజు అరెస్టుకు నిరసనగా నేడు బంద్కు పిలుపునిచ్చినట్లు మత్స్యకార నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం రాజయ్య పేటలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టారు. ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని 10వ వార్డ్ మెంబర్ మహేశ్, సీపీఎం నేత శ్రీనివాసరావు ఆరోపించారు.ఈ మేరకు బంద్ జయప్రదం చేయాల్సిందిగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాల్లో సోమవారం బంద్ జరుగుతుందని నక్కపల్లి మండల కార్యదర్శి రాజేష్ చెప్పారు. వాల్ పోస్టర్లను గ్రామాల్లో అతికిస్తున్నారు.

# ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం




అనకాపల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: స్థానిక న్యూ కాలనీలో ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చాలాకాలంగా ఉపాధ్యాయులుగా పని చేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను టెట్ ఎలిజిబిలిటీ టెస్ట్ నుంచి మినహాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు నూతన వేతన సవరణ సంఘాన్ని (పి ఆర్ సి) నియమించాలని, ఐ ఆర్ ను ప్రకటించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయుల డిఎ, ఇతర బకాయిలన్నీ చెల్లించాలన్నారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సీనియర్ నేత, మాజీ రాష్ట్ర కార్యదర్శి బి వెంకటపతి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాప్ ల భారం వెంటనే తగ్గించాలన్నారు. ఉపాధ్యాయులందరినీ పూర్తిగా బోధనకే పరిమితం చేయాలన్నారు. బోధనేతర పనులు అప్పగించొద్దన్నారు. విద్యా శాఖపై ఇతర శాఖల అధికారుల పెత్తనం లేకుండా చూడాలన్నారు. పర్యవేక్షణ ఇతర బాధ్యతలన్నీ విద్యాశాఖ అధికారులకే అప్పగించాలన్నారు. ఇతర శాఖల అధికారులకు అప్పగించడం వలన సమయం వృధా తప్పా, ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. ఈ శాఖలో లేని విధానంను విద్యా శాఖపై చేపట్టి ప్రయోగాలు చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు ప్రశాంతంగా, సక్రమంగా వారి విధులు వారు నిర్వహించుకునే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. అన్ని పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీపీవీ ధర్మారావు, ఎస్ దుర్గాప్రసాద్, మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూర్యనారాయణ, సన్యాసినాయుడు, కొణతాల గణేష్, సూరేష్, బాపునాయుడు, నరసయ్య నాయుడు, కన్నారావు, కిరీటి, గణపతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టి.సిరసపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




మునగపాక, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: మండలంలో టి సిరసపల్లి గ్రామంలో మయూర డయాబెటిస్ ఫౌండేషన్, అమెరికన్ క్లినిక్ అనకాపల్లి సంయుక్తంగా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఎంపీటీసీ మద్దాల వీరి నాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు, డాక్టర్ జి సునీల్ కుమార్ వారి మిత్ర బృందం చే షుగర్ పరీక్షలు, బీపీ పరీక్షలు, ఆరోగ్య సమస్యలను, పరీక్షించి ఖచ్చితంగా మందులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎంపిటిసి మద్దుల వీర్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా సేవ చేయాలనే ఆలోచన రావడం అభినందనీయమని, మానవసేవే మాధవసేవ అన్న చందంగా పేద పేద రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం డాక్టర్ జి సునీల్ కుమార్ సేవలు అభినందనీయమని, ఆయన్ను గ్రామం తరపున ఘనంగా సత్కరించారు.

# ఎర్రవరం గ్రామ పంచాయతీలో ఇంటింటికీ తాగునీరు

## : జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా 10 లక్షలు మంజూరు



అచ్యుతాపురం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: మండలంలోని ఎర్రవరం గ్రామ పంచాయతీకి జల్‌జీవన్ మిషన్ పథకం కింద 2023లో 13 లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరయ్యాయి. పిల్లవారి వీధి, ఎస్సీ కాలనీలో 13 లక్షల రూపాయలతో ఇంటింటికీ కోళాయిలు వేసి తాగునీరు సరఫరా పూర్తి చేశారు. ఈ పనులతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.బీసీ కాలనీలో నిధులతో పునరుద్ధరణబీసీ కాలనీ, కొల్లాటివారి వీధిలో జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్రమ్మ, కో–ఆప్షన్ సభ్యుడు నర్మల్ కుమార్‌లు నిధుల నుంచి 10 లక్షల రూపాయలు కేటాయించారు. ఇంటింటికీ కొళాయిలు అమర్చి నీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం తెచ్చారు. గ్రామ పంచాయతీ అధికారులు ఈ ప్రయత్నాలకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామీణాభివృద్ధికి మైలురాయిజల్‌జీవన్ మిషన్ లక్ష్యంగా ప్రతి ఇంటికి 55 లీటర్లు కాకుండా 100 లీటర్ల తాగునీరు అందించడం. ఎర్రవరంలో ఎస్సీ బీసీ కాలనీలకు ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తయ్యాయి. ఇలాంటి పథకాలు గ్రామీణ జీవితాన్ని మార్చాయి.

# ఘనముగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



జలుమూరు, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ శ్రీకాకుళం ఇందిరా విజ్ఞాన భవన్ లో ఘనంగా జరిగినది. నరసన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అండదండగా నిలిచి ఆదరించి వారి అభివృద్ధికి కృషి చేసి,ప్రజల చైతన్యము కోసం కృషి సెల్పిందని, స్వేచ్ఛ రాజకీయాలకు కాంగ్రెస్ నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి రమణ తదితరులు హాజరైనారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత




దేవరాపల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: అనారోగ్యం బారిన పడి వివిధ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిన బాధితులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలిచింది. మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. మండలంలోని నాగయ్య పేటకు చెందిన బోగేష్ కు రూ.74 వేలు, దండునాయుడికి రూ.20 వేల 200, గరిసింగి పంచాయితీ చిన గంగవరం గ్రామానికి చెందిన అద్దిపల్లి ఈశ్వరమ్మకు 65 వేల రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, దేవరాపల్లి మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, మాజీ కార్యదర్శి శరభాన సూర్యనారాయణ, జిల్లా టిడిపి తెలుగు యువత కార్యదర్శి గనిరెడ్డి కొండలరావు (జి కె) సర్పంచ్ లు కర్రీ పుష్ప, ఆదిరెడ్డి వరలక్ష్మి, సీనియర్ టిడిపి నాయకులు కర్రీ నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వర స్వామి వారికి వెండి వస్తువుల సమర్పణ



నర్సీపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: నర్సీపట్నం మండలం కొత్త బైపురెడ్డిపాలెం బ్రిడ్జి వద్ద వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన వెండి వస్తువులను ఆదివారం ఉదయం అలంకరించారు. ధనుర్మాసంలో భక్తులు సమర్పించిన కానుకలను స్వామివారికి అలంకరించడంతో స్థానికులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామివారికి సమర్పించిన శంఖ, చక్ర, కమల హస్తాలను, వక్ష స్థలమును భక్తులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు శేషాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మూలమూర్తులకు అలంకరించారు. ప్రముఖ దంత వైద్యులు బొంతు జగదీష్ బాబు శంఖ హస్తం, శ్రీశైలపు త్రినాధరావు చక్ర హస్తాన్ని, గ్రంధి నగేష్ కుటుంబసభ్యులు వక్షస్థలాన్ని సమర్పించగా, మరికొంతమంది సభ్యులు సమర్పించిన వెండితో కమల హస్తాన్ని ఆలయకమిటీ వారు తయారు చేయించారు. మోటమర్రి శ్రీధర్ కుటుంబసభ్యులు ఇత్తడి మకర తోరణాన్ని సమర్పించారు. ఈ వస్తువుల అలంకరణతో స్వామి వారు దేదీప్యమానంగా విరాజిల్లుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

# ట్రాఫిక్ సమస్యను అధికమించేందుకు ప్రజలు సహకరించాలి



పలాస, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ సమస్య అధికమవుతుందని,దానిని అధిగమించేందుకు ప్రజలు సహకరించాలని . మునిసిపల్,పోలీసు శాఖ సంయుక్తంగా కోరింది.ఈ మేరకు పలాస కాశీబుగ్గ కేటి రోడ్డు లో విపరీతంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఆదివారం కాశీబుగ్గ డిఎస్పీ షేక్ సహబజ్ అహమ్మద్,సి.ఐ ఎన్ని రామకృష్ణ,పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ సిసి కెమెరాలు అవసరం,ఎక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ అవసరం,ఎక్కడ జీబ్రా క్రాసింగ్ అవసరం,ఎక్కడ ఫుట్ పాత్ వ్యాపారస్తుల వలన ట్రాఫిక్ సమస్య కలుగుతుంది అనే విషయాలను చర్చించారు.మరియు ఇతర సమస్యలు కోసం మాట్లాడుకుని,ఆయా ప్రాంతాలను పై అధికారులు సందర్శించారు.

# 16వ శతాబ్దపు శ్రీ రాముని ఆలయ నిర్మాణంలో వివాదం

- రాముని ఆలయ నిర్మాణంలో అడ్డుపడుతు బెదిరిస్తున్నారని పెట్రోల్ పోసుకుని ఒకరు ఆత్మహత్యాయత్నం
- శ్రీరాముడు ఆలయ నిర్మాణంలో ఏ ఒక్క సంఘం సభ్యుల జోక్యం వద్దు అంటూ సూచించిన శ్రీరామ భక్తులు





**మధురవాడ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మధురవాడ 7వ వార్డ్ లో ఇటీవల కొద్ది రోజుల క్రితం శ్రీ రాముని విగ్రహం బయట పడింది. సమాచారం తెలుసుకున్న పురావస్తు అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఫల్గుణరావు బృందం శ్రీ రాముని విగ్రహం పరిశీలించి 16వ శతాబ్దపు విగ్రహం అని నిర్ధారించారు. అనంతరం స్థానికులతో మాట్లాడారు. శ్రీ రాముని విగ్రహంతో పాటు, సీతా, లక్ష్మణుల, ఆంజనేయ విగ్రహాలు లభ్య మయ్యే అవకాశం ఉందని అన్నారు. విగ్రహం మీరు కాపాడగలిగి పూజలు నిర్వహిస్తే నిర్వహించు కోవచ్చుని, లేదు మీరు విగ్రహాన్ని సంరక్షించుకోలేకపోతే మాకు అప్ప చెప్తే విశాఖ మ్యూజియంలో విగ్రహాన్ని ఉంచుతామని తెలిపారు. పూర్తి నివేదికను మా ప్రధాన కార్యాలయం కమీషనర్ కు అందచేస్తామని అనంతరం తదుపరి విషయాలు వెల్లడిస్తామని తెలిపారు. స్థానికులు శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్టించి ఆలయం నిర్మించుకుంటామని అన్నారని మీడియాకు పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. పురావస్తు శాఖ అధికారులు శ్రీ రాముని విగ్రహ వివరాలు వెల్లడించిన అనంతరం స్థానికులు మాట్లాడారు. శ్రీ రాముని విగ్రహాన్ని ప్రతిష్టించి తత్కాలిక ఆలయం నిర్మాణం చేపట్టి ప్రభుత్వ అనుమతులు పొందిన తరువాత సీతా రామ సమేత లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలతో ఆలయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామన్నారు. అనంతరం ఆలయ తాత్కాలిక ఆలయ నిర్మాణం ప్రారంభించారు. ఈ మధ్యలో టిడ్కో గృహాల సంఘం సభ్యుల మధ్య వచ్చిన వివాదం ఆలయ నిర్మాణం లోకి వచ్చి నువ్వా నేనా అంటూ ఒకరి కొకరు బెదిరింపులకు దిగారు. దీంతో ఆదివారం రాముని కోసం పెట్రోల్ పోసుకుని బలవన్ మరణం చెందే ప్రయత్నం మిరపకాయల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి పాల్పడ్డారు. స్థానికులు సకాలంలో స్పందించి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఆయనను కాపాడారు. ఈ ఘటన పై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంఘం సభ్యులు వేదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. శ్రీ రాముని విగ్రహం మొదట చూసి నప్పటి నుండి ఆయనకు ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పంతో అందరిని కలుపుకొని ఆలయ నిర్మాణం ప్రారంభిస్తే నాపై అక్కసుతో సంఘం సభ్యులు లేని పోని వన్నీ సృష్టించి నిందలు మోపి బెదిరిస్తున్నారని అన్నారు. కార్పొరేటర్ వద్దకు వెళ్లి ఆయనకు తెలిపి ఆలయ పనులు ప్రారంభిద్దామంటే సంఘం అధ్యక్షులు గా ఉన్న చంటి ఆయన వచ్చి పరిశీలించారుగా తెలియ చేద్దాములే అని తెలిపి సంఘం ఖాతా లో 10000/- రూపాయలు ఆలయ నిర్మాణానికి అందచేశారని అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ సీనియర్ నేత, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పిళ్ళా వెంకటరావు సమస్య పరిష్కరించేందుకు వస్తే ఆయన సమక్షంలో మాట మార్చి నేనే స్వార్ధంతో ఆలయ నిర్మాణం చేపడుతూ కార్పొరేటర్ ను దూశించినట్లు అనటంతో శ్రీ రాముని ఆలయ నిర్మాణం కోసం అడ్డు పడుతుంటే తట్టుకోలేక పెట్రోల్ పోసుకుని బలవన్ మరణానికి పాల్పడ్డానని తెలిపారు. ఇదే విషయం పై టిడ్కో నివాసాల సంఘం అధ్యక్షులు నరవ చంటి మాట్లాడుతూ ఇటీవల నేను శస్త్ర చికిత్స చేయించుకుని వచ్చానని అందువల్ల కార్యక్రమాలకు దూరంగా ఉన్నానని అన్నారు. శ్రీరాముని విగ్రహం మొదట చూసిన శ్రీనివాస్ రెడ్డి సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్నారని ఆయన సంఘం లో పలు అక్రమాలకు పాల్పడుతూ ఆయన చేష్టలతో సంఘం సభ్యులు స్థానిక టిడ్కో నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. శ్రీ రాముని ఆలయ నిర్మాణం కొరకు సంఘం ఖాతాలో 10000/- రూపాయలు నగదు శ్రీనివాస్ రెడ్డికి అప్పగించామని ఆయన ఆలయ నిర్మాణం చేపట్టారని అన్నారు. శనివారం రాత్రి సంఘం సభ్యులు తీర్మాణంతో శ్రీ రాముని ఆలయం కు రేకులు వేసి పూర్తయ్యిన అనంతరం కాలనీ సంఘం పేరుతో బోర్డు అమరుద్దామని అనటంతో శ్రీనివాస్ రెడ్డి అడ్డు పడ్డాడని అన్నారు. సంఘం సభ్యులు కాకుండా రాముని పేరుతో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పేరులు మాత్రమే వేయాలని అనటంతో వివాదం వచ్చిందని అన్నారు. ఆదివారం ఈ సమస్య పరిష్కారానికి విచ్చేసిన పిళ్ళా వెంకటరావు మాట్లాడుతుండగా పెట్రోల్ పోసుకుని మంట అంటించుకునే ప్రయత్నం చేసాడని అన్నారు. తక్షణమే స్థానికులు ఆయనను కాపాడటంతో ప్రమాదం తప్పిందని అన్నారు. పిళ్ళా వెంకటరావు పోలీసులకు సమాచారం అందచేయటంతో పీఎంపాలెం సీఐ బాలకృష్ణ ఆదేశాలతో ఎస్ ఐ నరేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలతో మాట్లాడి తక్షణమే ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఆలయ నిర్మాణం చేపట్టవద్దని తక్షణమే పనులు నిలిపివేసి అనుమతులు పొందాలని సూచించారు. ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్ కి వచ్చి వివరణ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నరేష్ మాట్లాడుతూ శాంతి పరి రక్షణలో భాగంగా ఎవరికి అటివంటి ఆగాతం కలగ కుండా ఉండాలని ఇటువంటి దుష్ చర్యలకు పాల్పడటం నేరమణి వారికి తెలిపారు. దేవుని మందిరం నిర్మించిన ప్రభుత్వ స్థలంలో నిర్మించేటప్పుడు సంబంధించిన అన్ని శాఖల అనుమతులు పొంది ఆలయ నిర్మాణాన్ని శాస్త్రోక్తంగా నిర్మించాలని అన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా వ్యవహారిస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ ప్రస్తుతం టిడ్కో నివాసాల లో సంఘం సభ్యులకు ఎవరికి సంబందించిన రాముడు కాదు 16వ శతబ్దానికి చెందిన శ్రీ రాముని విగ్రహం ఈ ప్రాంతంలో బయటపడింది అంటే ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు అందరూ చేసుకున్న అదృష్టం గా భావిస్తున్నామని ప్రజలు అందరం ఏకమై స్థానిక కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ, వెంకటరావు సలహాలు సూచనలతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఆలయ నిర్మానానికి సహకరించాలని కోరుతామని అన్నారు. వారి సహకారంతో అధికారుల నుండి అనుమతులు పొంది ఆలయ నిర్మాణం చేపడతామని అన్నారు. శ్రీ రాముడు ఏ ఒక్కరి సొంతం కాదని మా శ్రీ రాముని భక్తుల మనోభావాలను కించపరచకుండా స్వార్ధ రాజకీయాలు స్వలబ్ది కి పోయి ఇటువంటి గొడవలకు పాల్పడి ఆలయ నిర్మానానికి అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. నిజమైన శ్రీరామ భక్తులు ఎవరు ఇలా వ్యవహారించారని అన్నారు. హిందూ ధార్మిక సంఘాలతో వారి సహకారంతో, శ్రీ రామ భక్తులు అందరం ఏకమై ఆలయ నిర్మాణం చేపడతామని అన్నారు. ముఖ్యంగా ఈ గొడవకు కారణం టిడ్కో నివాసాలలో ఇంకా లబ్ధిదారులకు అందచేయని నివాసాలలో కాళి ఉన్న వాటిని 7 నుండి 8 వేలకు అద్దెలకు ఇచ్చి సంఘం సభ్యులు వసూళ్లు చేస్తున్నారని, అదే కాకుండా విద్యుత్ మీటర్ లేని ఇళ్లకు విద్యుత్ మీటర్ ఉన్న ఒక్కో ఇంటి నుండి ఐదారు ఇళ్లకు ఉపయోగిస్తున్నారని అపార్ట్మెంట్ తరహాలో నెలకు రెండు వందలు మైంటెనెన్సు ఇవ్వాలని బెదిరిస్తూ వసూళ్లు చేస్తున్నారని అన్నారు. సంఘం పేరుతో వసూళ్ళు చేసిన నగదు పంపకాళ్ళల్లో వచ్చిన వివాదం కాకుండా రాముని పేరు చెప్పుకుని సంఘం పేరు రామునికి పెట్టి వ్యాపారం చేసే ప్రయత్నంలో ఈ గొడవ చెలరేగిందని ఇటువంటి వారిని రాముని ఆలయ నిర్మాణం లో అవకాశం ఇవ్వ వద్దని కొందరు శ్రీరామ భక్తులు అభిప్రాయపడ్డారు.

## గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### హోమ్ కమింగ్ లో విద్యార్థుల సందడి
















**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** "హోమ్ కమింగ్" పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం రెండు రోజులపాటు గీతం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాలలో నివాసం ఉంటున్న గీతం పూర్వ విద్యార్థులు ఈ ఉత్సవాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. శనవారం నాడు ఈ సమ్మేళనంలో భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన, క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజనీరింగ్, ఫార్మశీ, సైన్స్, మేనేజ్‌మెంట్, దంత వైద్య విభాగాలలో అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహ హాజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదాన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు పలు క్రీడా, స్రాంస్కృతిక కార్యక్రమాలతో గీతం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ గీతం ప్రగతిని, భవిష్య ప్రణాళికలను వివరించారు. గీతం విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ శ్రేణి విద్యా సంస్థగా తీర్చిదిద్దడానికి బోధనతో పాటు పరిశోధనలపై ప్రధానంగా దృష్టి సారించామని తెలిపారు. కాలానుగుణంగా కోర్సులను మార్పుచేయడంతో పాటు అధ్యాపకులకు నిరంతర శిక్షణా కార్యక్రమాలతో బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నూతన విభాగాలను ఏర్పాటు చేయడం, విద్యార్థులకు అవకాశాలు పెరిగేలా శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడిరచారు. పూర్వ విద్యార్థులు గీతం ప్రగతిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుత కాలంలో విద్యారంగాన్ని సహితం ప్రభావితం చేస్తుందని అందుకు తగిన విధంగా నూతన విద్యావిధానాన్ని అనుసరిస్తూ గీతం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం స్టూడెంట్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్, గీతం పూర్వవిద్యార్థుల సంబంధాల విభాగం డిప్యూటీ డైరక్టర్ పి.నవీన్, వివిధ కళాశాలల డీన్‌లు పాల్గొన్నారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యార్థులను అవార్డులతో సన్మానించారు. పారిశ్రామిక వేత్తగా ఎదిగిన గీతం పూర్వవిద్యార్థి డిజివృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు రాఘవన్ వెంకటేషన్, నారీకేర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు కనుమూరి గాయత్రి, ప్రముఖ ఐటి సంస్థ (టిసిఎస్) యూరప్ వ్యవహారాల అధిపతి సి.సప్తగిరి, వి.ఎఫ్.ఎక్స్. నిపుణుడుగా పలు జాతీయ చలన చిత్రాలకు పని చేసిన జయకర్ ఆరుద్ర లకు విశిష్ట పురస్కారాలను అందజేశారు. గీతంలో విద్యాభ్యాసం తాము ఉన్నత స్థానాలకు చేరడానికి ఎంతో దోహద పడిరదని వారు తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. ఈ సందర్భంగా గీతం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ విశాఖ శాఖ నూతన సభ్యులను శ్రీభరత్ అభినందించారు. ఈ హోమ్‌కమింగ్‌లో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# రిజర్వ్ బ్యాంక్ అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలి




**అక్కయ్యపాలెం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, విశాఖపట్నం యొక్క ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఆదివారం విశాఖపట్నం రామా టాకీస్ రోడ్డులో గల డా.బి.ఆర్.అంబేడ్కర్ భవనం లో జరిగింది. ఈ సమావేశానికి బ్యాంకు అధ్యక్షులైన జె.వి.సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. ఆయన అధ్యక్షోపన్యాసం చేస్తూ భారత ప్రభుత్వం 2020 లో ఆర్డినెన్సు స్థానంలో బిల్లుని ప్రవేశపెట్టి, చర్చ లేకుండానే సహకార చట్టాన్ని ఆమోదించిందని, ఇటీవల కాలంలో ఆ సవరణలలోని కొన్ని అంశాలపై తే. 29-07-2025 మరియు 10-12-2025 న రెండు నోటిఫికేషన్ లను జారీచేసి అమలు చేసేందుకు సిద్ధమైందని, ఈ నిబంధనల ద్వారా సహకార సంస్థల పాలకవర్గ పదవీకాల పరిమితిని నిర్దేశించటం మరియు పాలక వర్గ సభ్యుల పదవుల రద్దుకు ఆదేశించే అధికారాలను రిజర్వ్ బ్యాంకుకు దఖలు పరిచిందని, వీటివల్ల సహకార రంగానికి జరుగుతున్న నష్టాలకు, సభ్యుల ప్రజాస్వామిక హక్కులకు కలుగుతున్న విఘాతం తదితర అంశాలను కూలంకషంగా చర్చించటానికి, తగు నిర్ణయాలు తీసుకోవటానికి ఈ సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఈ సమావేశం లో బ్యాంకు అన్ని బ్రాంచీలకు చెందిన సంప్రదింపుల కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను తెలియ పరిచి, పాలకవర్గానికి మార్గదర్శనం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంకు ఉపాధ్యక్షులు మరియు నాప్కాబ్ డైరెక్టర్ అయిన . చలసాని రాఘవేంద్ర రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సహకార చట్టాలకు చేసిన సవరణల గురించి, వాటివల్ల సహకార రంగం లో జరిగే ప్రతికూల ప్రభావాల గురించి, ఈ సవరణలు, నోటిఫికేషన్ లపై వివిధ రాష్ట్రాల అర్బన్ బ్యాంకు ఫెడరేషన్ సమావేశాలలో చేసుకున్న తీర్మానాల గురించి, నాప్కాబ్ సమావేశం లో జరిగిన చర్చ గురించి వివరించారు. నాప్కాబ్ ఈ సమస్యలపై ఒక ఉప.సంఘాన్ని ఏర్పాటు చేసిందని, ఆ నివేదిక ననుసరించి తగు నిర్ణయాలు తీసుకుంటుందని, 16-12-2025 తేదీన విజయవాడ లో మన రాష్ట్ర ఫెడరేషన్ సమావేశమై కేంద్రప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించిందని, దేశం లోని అన్ని ఫెడరేషన్ లు, రాష్ట్రాలలోని అన్ని అర్బన్ బ్యాంకులు సభ్యుల సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం మరియు ఈ చట్టాలపై మద్రాస్ హైకోర్టు లో విచారణ జరుగుతోందని, కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలను నిలుపుదల లేదా రద్దు చేసేవరకు అవసరమైతే న్యాయ పోరాటం చేయాలని దానికి తగు తీర్మానాలు చేయాలని సూచించారు.బ్యాంకు పూర్వ అధ్యక్షులు మరియు మార్గదర్శకులు అయిన మానం ఆంజనేయులు మాట్లాడుతూ సహకార చట్ట సవరణలు సహకార సంఘాల స్వయం ప్రతిపత్తిని హరించే విధంగా ఉన్నాయని, సహకార స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని, ఇది జాతీయ సమస్య అని, వీటి అమలును గట్టిగా వ్యతిరేకించాలని, ఈ సమస్యలకు తగు పరిష్కారాలను సూచించాలని తెలిపారు. 2025 వ సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సహకార సంవత్సరం గా ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు సహకార సంస్థలను నిర్వీర్యం చెయ్యటానికి, పాలక వర్గాలను నియంత్రించటానికి, సభ్యుల ప్రయోజనాలను దెబ్బ తియ్యటానికి దురాలోచనలు చేస్తున్నాయని తెలిపారు. అందువల్ల సహకార బ్యాంకులు సుప్రీమ్ కోర్టు కైనా వెళ్లి న్యాయ పోరాటం చెయ్యాలని పిలిపునిచ్చారు. బ్యాంకు పాలకవర్గం సభ్యులు సి. ఆర్. సుకుమార్ ఈ చట్టాలలోని న్యాయపరమైన ఇబ్బందులను వివరించారు. బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ఇతర పాలకవర్గ సభ్యులు కూడా ఈ చట్ట సవరణల వల్ల సహకార రంగానికి జరిగే నష్టాలను విశదీకరించారు

బ్యాంకు యొక్క అన్ని బ్రాంచీల ప్రతినిధులు సమావేశం లో పాల్గొని ఈ సవరణల పై దేశంలోని అన్ని సహకార సంస్థలతో సమన్వయము చేసుకొని న్యాయ పోరాటం చేయాలనీ, మన బ్యాంకు సభ్యులను చైతన్య పరుస్తామని, పాలకవర్గం తీసుకొనే ఎటువంటి చర్యలకైనా తమ సంఘీభావం, మద్దతుగా ఉంటుందని తెలియజేసారు. తద నుగుణంగా పాలకవర్గం చేసిన తీర్మానాలకు తమ ఆమోదం తెలిపారు. జాతీయ అర్బన్ బ్యాంకుల సమాఖ్య కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు తో చర్చలు జరిపి సహకార బ్యాంకులకు హాని చేసే బ్యాంకింగ్ నియంత్రణ చట్ట సవరణల అమలు నిలుపుదలకు తక్షణమే చర్యలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది.

### సమావేశంలో బ్యాంకు పాలకవర్గ సభ్యులైన సి.కృష్ణమోహన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు

సహకార వ్యవస్థ మౌలిక స్వరూప, స్వభావాలకు హాని కలిగించే ప్రభుత్వ చర్యలను సమావేశం ఖండిస్తూ, రిజర్వు బ్యాంకు ఈ సవరణపై మద్రాసు హైకోర్టు తీర్పు వచ్చేవరకు వేచి చూడకుండా అమలుకు ఒత్తిడి చేయడం సరికాదని, ప్రజాస్వామిక సంస్థల నిర్వహణలో మితిమీరిన జోక్యం వాటికి హాని కలిగిస్తుందని గుర్తించాల్సిందిగా కోరుతూ సమావేశం తీర్మానించింది. ఈ అంశంలో ఇతర సహకార బ్యాంకులు, సహకార బ్యాంకుల ఫెడరేషన్లతో కలిసి బ్యాంకింగ్ నియంత్రణ చట్టంలో చేసిన సవరణలు రద్దు కొరకు కృషి చేయాలని, న్యాయపరమైన చర్యలు సహా అన్ని రకాలుగా సహకార సంస్థల రక్షణకు కృషి చేయాలని పాలకవర్గానికి నిర్దేశిస్తూ ప్రత్యేక సర్వసభ్య సమావేశం తీర్మానిస్తున్నది.

# వికసిత్ భారత్ 2047 అభివృద్ధి దిశ

- అడుగులు పై పరిశోధన పత్రం సమర్పణ
- ఆచార్య కొండపల్లి పరమేశ్వరరావు




**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** ఇటీవల ఉస్మానియా యూనివర్శిటిలో 108 వ భారత ఆర్థిక సంఘ వార్షిక సమావేశంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం సీనియర్ ఆచార్యులు డాక్టర్ కొండపల్లి పరమేశ్వరరావు పాల్గొని వికసిత్ భారత్ - 2024 అభివృద్ధి చెందిన దేశ సాధన దిశగా వేస్తున్న అడుగులు అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె. పరమేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వివిధ ఆర్థిక శాస్త్రవేత్తలు కూడా పరిశోధనా పత్రాలు సమర్పించి చర్చించారు. దేశ ఆర్థిక వ్యవస్థ లో పెనుమార్పులు సంతరించుకున్నాయని, పేదవారు సైతం అభివృద్ధి చెందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక విధానాలు పాటిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు నుంచి ఆర్థిక వేత్తలు ప్రముఖులు పరిశోధకులు, పాల్గొని భారత్ 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి సూచనలు సలహాలు ఈ సమావేశంలో అందించారు.

# అంతర్జాతీయ పోటీల్లో రాణించాలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణ బాబు



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం సాయి కోచింగ్ తీసుకుంటున్న అట్టాడ చరణ్ అంతర్జాతీయ క్రీడల్లో రాణించి దేశానికి పేరు తేవాలని ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్ నాయుడు ( గణబాబు) అన్నారు. ఆదివారం పోర్టు స్టేడియంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వి.జి.వి.ఆర్ నాయుడు మాట్లాడుతూ చైనాలో జరిగి న ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ కి భారత్ జట్టుకు ప్రాతినిధ్యంసహించి కాంస్యపతకం సాదించిన సందర్భంగా చరణ్ ఘనంగా సత్కరించారు. శ్రీకాకుళం జిల్లా పలాన నుంచి పచ్చిన యువ వాలీబాల్ క్రీడాకారుడు అట్టాడ చరణ్ ఐ ఎస్ ఎఫ్ జూలై 2024 లో ఎస్ టీ సి లో చేరిన అనంతరం చీఫ్ కోచ్ ఎం. సత్యనారాయణ సారధ్యంలో శిక్షణపొంది తక్కువ కాలంలోనే ప్రతిభా వంతుడుగా రాణించారన్నారు. మరిన్ని విజయాలు చేరువ చేసుకోవాలని అభినంచారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ చీఫ్ కోచ్ మార్గదర్శకత్వంతో వాలీబాల్ క్రీడలో ప్రతిభ సాదించి ఉన్నత స్థాయి వాలీబాల్ క్రీడలో రాణించడం పట్ల ప్రసంసించారు. సాయి చీఫ్ కోచ్ ఎం. సత్యనారాయణ మాట్లాడుతూ 2025 జూలై థాయిలాండ్లో జరిగిన ఆసియా ఛాంపియన్ షిప్ లో అండల్ 16 భారత జట్టుకు ప్రాతినిధ్యంవహించి కాంశ్య పతకం సాధించారని, డిసెంబర్ 2025 లో వరల్డ్ స్కూల్ ఛాంపియన్ షిప్ భారత జట్టు కెప్టెన్ గా నాయకత్వం వహించారన్నారు. చరణ్ భవిష్యత్ లో ఇంకా అద్భుతమైన విజయాలు సాదించి దేశానికి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి లో కోచింగ్ తీసుకుంటున్న క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.

# మర్యాద పూర్వక కలయిక




**విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఆదివారం ఉదయం వీఏంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని మర్యాద పూర్వకం కలిసారు. రాష్ట్ర ప్రభుత్వం కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన బోయిన గోవిందరాజుల నేతృత్వంలో పలువురు డైరెక్టర్లు ఆయన్ని కలిసి, పుష్ప గుచ్చం అందజేసి, సత్కరించారు. ఈ సందర్భంగా వీఏంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య కార్యకర్తలను గుర్తించి, వారికి సముచిత స్థానం కల్పిస్తుందని, అన్ని అంశాల్ని పరిగణన లోకి తీసుకొని, నామినేట్ పోస్టులు భర్తీ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్లు సంతోష్ కుమార్, అప్పారావు, శ్రీనివాస్, జామి వెంకట్రావు, డోకి రాజేష్, కళింగ వైశ్య ప్రాంతీయ అధ్యక్షులు, కార్యదర్శులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# మహాసభల వేదికగా సిఐటీయు జెండా ఆవిష్కరణ..



**మధురవాడ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** సిఐటియు 18వ అఖిల భారత మహా సభల జయప్రదం చేయాలని సిఐటియు జోన్ అధ్యక్షులు డి అప్పలరాజు కోరారు. మహాసభలు సందఠరేగా శ్రీకృష? అనుబంధ భావన నిర్మాణం కార్మిక సంఘం కొమ్మాది సాయిరాం కాలనీ కూడలి వద్ద ఆదివారం సిఐ టియు జెండాను సంగం అధ్యక్షులు కావాల లక్ష్మణ ఆవిష్కరించారు. ఈ సందఠరేగా జోన్ అధ్యక్షులు డీ అప్పలరాజు మాట్లాడుతూ సిఐటియు మహాసభలకు భారతదేశం నలుమూలల నుండి కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న నాయకులు వస్తారని తెలియజేశారు. కార్మికుల హక్కులను, చట్టాలను కాలరాస్తున్న సందఠరేలో,బీజేపీ,టీడీపీ ప్రభుత్వాలు కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి చేస్తున్న కాలంలో జరుగుతున్నాయని వివరించారు. దాడిని ఎదుర్కోవడం కోసం భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన జరుగుతుందని తెలిపారు. మహాసభల సందఠరేగా జనవరి 4న ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉమెన్స్ కాలేజీ నుండి లక్ష మందితో భారీ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ స్టేడియం లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. కార్మికులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి రాజ్ కుమార్ కోరాడ రమణ సిహెచ్ లక్ష్మణరావు ఎం సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం.పాలెంలో వైస్సార్సీపీ ఆత్మీయ సమావేశం




**మధురవాడ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 6వ వార్డు పరిధి లోని పి.ఎం.పాలెం శంబువానిపాలెం లో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'ఆత్మీయ సమావేశం' నిర్వహించారు. 6వ వార్డు అధ్యక్షులు పోతిన ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందరంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సమస్యలను కార్యకర్తలు ఆయన ద ృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి క ృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతిన హనుమంతరావు, గుడ్ల పోలిరెడ్డి,రోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కొత్త సంవత్సర వేడుకల్లో హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు

**• బహిరంగ జూదం, మద్యపానం నిషేధం • బీచ్ రోడ్డు లో ఉన్న హెూటల్స్ పై ప్రత్యేక నిఘా • భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల రావు**



**భీమిలి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 31వ తేదీన న్యూ ఇయర్ వేడుకలలో హద్దులు దాటితే ఉపేక్షించేది లేదని భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల రావు ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా బీచ్ రోడ్డు లో ఉన్నటువంటి హెూటల్స్ నిబంధనలకు లోబడి న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించాలని అన్ని హెూటల్స్ కు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. బహిరంగంగా జూదం, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.భీమిలి ప్రాంతంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించే హెూటల్స్ లో గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఒకవేళ డ్రగ్స్, గంజాయి దొరికినట్లైతే తీవ్ర పరిణామాలు ఎదొర్కోవలసి ఉంటుందని తెలిపారు.అర్ధ రాత్రులు రోడ్డు లపై బైక్ లపై ప్రజలకు ఇబ్బంది కలిగించే విదంగా డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని సిఐ తిరుమలరావు తెలిపారు.

# కళాకారుల శిక్షణ కోసం భీమిలిలో భవనం: గంటా



**భీమిలి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** కళాకారుల శిక్షణకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అందులో భవనాన్ని నిర్మిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ముడసర్లోవ పార్కులో ఆదివారం జరిగిన ఉత్తరాంధ్ర నవ చైతన్య కళా నాట్య సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2014 -19 లో టీడీపీ హయాంలో శిక్షణ కేంద్రం కోసం భీమిలిలో ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందన్నారు. కళాకారులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక పెన్షన్లు సహా ప్రోత్సాహకాలను అందిస్తోందని పేర్కొన్నారు. వాన చినుకు కోసం తాపత్రయ పడే రైతు కుటుంబం వేదనను కళ్లకు కట్టినట్టు ప్రదర్శించిన కళా బృందాన్ని గంటా అభినందించారు. కళాకారుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా సత్కరించారు.

# ఆరిలోవ ప్రెస్ క్లబ్ లో 2026 డైరీ ఆవిష్కరణ

**– ఆవిష్కరించిన ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు – నిష్పక్ష పాతంగా ప్రచురించే వార్తలకు గుర్తింపు ఉంటుందన్న సీఐ**



**ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** వాస్తవాలు ప్రతిబింబించేలా ప్రచురించే వార్తలు వలన సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆరిలోవ ప్రెస్ క్లబ్ లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముద్రించిన డైరీ-2026 ని ఆవిష్కరించి ఆరిలోవ లో వర్కింగ్ జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నాలుగవ స్తంభంగా గుర్తింపు తెచ్చుకున్న పత్రికలు సమాజ హితానికిదోహదపడేలా వార్తలు ప్రచురించాలని కోరారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ విశాఖలో జర్నలిస్టులు కేవలం తమ వృత్తికే అంకితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటున్నారని అన్నారు. విలేకరుల ఆరోగ్య సంక్షేమానికి ప్రత్యేకమైన కార్యక్రమాలనుతమ అసోసియేషన్ చేపట్టనున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు.త్వరలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు, ట్రెక్కింగ్ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.. ఆరిలోవ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుపి. రామరాజు మాట్లాడుతూ నూతనముగా ఏర్పాటు అయిన ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమాజంలో గుర్తింపు తెచ్చుకునే విధంగా సేవలు అందించాలని లక్ష్యంతో ఏర్పాటు అయ్యిందన్నారు.సీనియర్ జర్నలిస్ట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు వార్తలు రాయడంలో మెలకువలు నేర్చుకొని మంచి వార్తా కథనాలను ప్రచురించాలని సూచించారు విశాలమైన ఆరిలోవ ప్రెస్ క్లబ్ భవంతిలో వినోదానికి, క్రీడలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తే ఎంతో గుర్తింపు లభిస్తుందని సూచించారు. అనంతరం ముఖ్యఅతిథి ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ మల్లేశ్వరరావును స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను ఆరిలోవ ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆర్. ఏ పాత్రో, గౌరవ సలహాదారులు కె. కృష్ణ పాత్రో, ఆరిలోవ ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ కోట రాంబాబు,ట్రెజరర్ పి. శ్యాంసుందర్,ఉపాధ్యక్షులు కంచుమూర్తి శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ సభ్యులు,స్థానిక జర్నలిస్టుస్ మిత్రులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టు,మహారాణి పేట లో కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్



**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ లో శాంతి భద్రతను ద ృఢంగా నిలబెట్టడానికి పోలీసులు పటిష్ట చర్యలకు దిగారు.కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు మహారాణిపేట, ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్‌లో ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీ చేస్తూ, సరైన ధ ృవపత్రాలు లేని వాహనాలను గుర్తించారు. మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 12 వాహనాలు, ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ చర్యల ద్వారా నగరంలోని నేరాల నియంత్రణ మరింత పటిష్టం గా ఉంటదిని ఎయిర్ పోర్టు సీఐ శంకర్ నారాయణ తెలిపారు. ప్రజల భద్రత కోసం ద ృఢమైన చర్యలు తీసుకుంటూ, శాంతి భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చుతోందని అన్నారు.



# భోగి, సంక్రాంతి, కనుమ పండగల విశిష్టత అందరూ తెలుసుకోవాలి




**పద్మనాభం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** రాబోయే ఉత్తరాయణం, బోగి, సంక్రాంతి పండుగల విశిష్థత ను తెలియజేయడానికి పద్మనాభం మండలంలోని చిన్నాపురం, కొయ్యపేట గ్రామాల్లో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గురువు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. భగవద్గీత జ్ఞానం ప్రకారం "క్రాంతి అంటే తిరుగుబాటు" అని, "సంక్రాంతి అంటే మనిషి లోని దుర్గుణాల పై తిరుగు బాటు" అని , సుఖ భోగ వాంఛ లను అగ్ని కి ఆహుతి చేయాలని బోగి మంటలు అనే అగ్ని లో కోరికలు, సకల కర్మలు కాల్చివేసెందుకు గుర్తు అని తెలుసుకోవాలి.కోరికలు, కర్మలు పూర్తిగా లేకుండా పోతే ఉత్తరాయణం రోజు మోక్షం కలిగి విముక్తి కలుగుతుంది. కాబట్టి సంక్రాంతిని పెద్ద పండుగ అంటారని తెలియజేసారు.దక్షిణాయణం లో చివరి రోజును బోగి పండుగ అంటారు, కర్మలు అనే కట్టెలు కాలిపోవాలి అని భోగి రోజున కట్టెలు కాలుస్తారు., అలా అనేక జన్మల కర్మలను కాల్చుకుని యోగులు ఉత్తరాయణం లో మోక్షం పొందుతారు... కాబట్టి దైవ జ్ఞానం తెలుసుకుని ప్రజలందరూ జ్ఞానులుగా , యోగులుగా మారి జ్ఞానాగ్ని తో కర్మలు కాల్చుకోవాలి అనే ఈ పండుగల అంతరార్థం ను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కే.త్రినాధ రావు వి.భవాని, బి.అంకమ్మ, కే రాజు, బంగారు తల్లి, మంగమ్మ, సత్యం, సంతోష్ లక్ష్మి లు పాల్గొన్నారు.